APTEL 2009/31957

NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | శుక్రవారం, 17 అక్టోబర్ 2025, | సంపుటి : 17 | సంచిక : 50 | పేజీలు 12 | వెల : 5/-


## 15 ఏళ్లు బలంగా ఉండాలి



2లో..

## నేడు ఆశన్న లొంగుబాటు!

### ఆయనతో పాటు పలువురు మావోయిస్టు నేతలు

### జగదల్‌పుర్‌కు చేరుకున్న 200 మంది

దేశంలో మావోయిస్టు ఉద్యమ చరిత్రలో మరో అతిపెద్ద లొంగుబాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పొలిట్‌బ్యూరో సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్ 60 మంది సహచరులతో మహారాష్ట్ర సీఎం ఎదుట బుధవారం లొంగిపోయిన విషయం తెలిసిందే. మావోయిస్టు కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ జిల్లా జగదల్‌పుర్‌లో ఆ రాష్ట్ర సీఎం విష్ణుదేవ్ సాయి, హెూంమంత్రి విజయ్‌శర్మ ఎదుట శుక్రవారం మరో 200 మంది లొంగిపోయేలా భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. వీరిలో మాడ్ డివిజన్‌కు చెందిన దాదాపు 100 మంది ఉన్నారు. కేంద్ర కమిటీ సభ్యుడు రూపేశ్ ఎలియాస్ ఆశన్న, మాడ్ డివిజన్ కార్యదర్శి రనిత, ఇద్దరు దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, 15 మంది డివిజనల్ కమిటీ సభ్యులు గురువారం ఇంద్రావతి నది దాటి బైరాంగఢ్‌కు తరలివచ్చారు. పదుల సంఖ్యలో మావోయిస్టులు నదిని దాటుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. వీరిని జగదల్‌పుర్ తరలించేందుకు పోలీసులు నాలుగు బస్సుల్ని ఏర్పాటు చేశారు. మరోవైపు బుధవారమే ఛత్తీస్‌గఢ్ కాంకేర్‌లోని కామ్‌తేరా బీఎస్ఎఫ్ క్యాంపునకు చేరుకున్న మావోయిస్టు కేడర్ సైతం వీరితో జత కలిసింది. గురువారం రాత్రి 200 మందితో కూడిన ఈ బృందం జగదల్‌పుర్‌కు చేరుకుంది.

# 42% రిజర్వేషన్ల పిటిషన్ కొట్టివేత

### పాత రిజర్వేషన్ల ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకోవచ్చు

### ఈ ఆదేశాలు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న కేసుపై ప్రభావం చూపబోవు: సుప్రీంకోర్టు



**దిల్లీ: నీలగిరి వార్త అక్టోబర్ 16:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ)ని సుప్రీంకోర్టు కొట్టేసింది. పెండింగ్‌లో ఉన్న కేసుపై మెరిట్స్ ఆధారంగా విచారించి ఉత్తర్వులిచ్చే విషయంలో హైకోర్టుకు ఈ ఆదేశాలు ఎలాంటి అడ్డంకికాబోవని స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ఇచ్చిన జీవో నంబరు.9పై స్టే విధిస్తూ హైకోర్టు జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన ఎస్ఎల్‌పీపై గురువారం సుప్రీంకోర్టులో 40 నిమిషాలు వాదనలు సాగాయి. అనంతరం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్‌మెహతాలతో కూడిన ధర్మాసనం ఉత్తర్వులిచ్చింది. తాము ఇక్కడ రిజర్వేషన్లపై ఎలాంటి పరిమితులూ విధించలేదని, అందువల్ల ఇప్పటికే అమల్లో ఉన్న రిజర్వేషన్ల విధానాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుకోవచ్చని జస్టిస్ విక్రమ్‌నాథ్ పేర్కొన్నారు. "రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలు నిర్వహించుకోమని హైకోర్టు చెప్పలేదు. ఇప్పటికే ఉన్న విధానం ప్రకారం జరుపుకోవచ్చని పేర్కొంది. ఎన్నికలపై హైకోర్టు స్టే ఇవ్వలేదు కాబట్టి వాటిని కొనసాగించుకోవచ్చు" అని జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టత ఇచ్చారు. బీసీ రిజర్వేషన్ల పెంపుకోసం ఇచ్చిన జీవోను ఎన్నికలు నోటిఫై చేయడానికి ముందే ఇవ్వకుండా కేవలం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన రోజే ఎందుకిచ్చారని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పెంచుతూ బిల్లులు పాస్‌చేశాం, దాని ప్రకారం పంచాయతీరాజ్ చట్టానికి సవరణచేస్తూ ఆర్డినెన్స్ జారీచేశామంటున్న ప్రభుత్వం అవి ఇంకా తుదిరూపు దాల్చకముందే

-మిగతా 2లో

## స్థానిక ఎన్నికల్లో పోటీకి ..

## ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు

### తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం



**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 16:** స్థానిక ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లలు నిబంధనపై తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లల నిబంధన తొలగించాలని మంత్రి వర్గం నిర్ణయించింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. కేబినెట్ నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వివరించారు. పలు రంగాలకు భూ కేటాయింపులు జరిపేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. మద్దతు ధరతో పాటు సన్నవడ్లకు బోనస్ కూడా ఇస్తామన్నారు."రాష్ట్రంలో కొత్తగా 3 వ్యవసాయ కళాశాలల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నల్సార్‌లో స్థానిక విద్యార్థులకు 50శాతం సీట్లు ఇవ్వాలని కేబినెట్ తీర్మానించింది. నల్సార్ వర్సిటీకి గతంలో ఇచ్చిన దానికంటే అదనంగా 7 ఎకరాలు ఇస్తాం. రైతులు పండించిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని నిర్ణయించాం. కేంద్రం కొనుగోలు చేసినా.. చేయకపోయినా మా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ప్రజాపాలనకు రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహిస్తాం. దీనికి సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ వేశాం. హైదరాబాద్ మెట్రోకు సంబంధించి కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించాం. మెట్రో రెండో

-మిగతా 2లో

## చంద్రబాబు నేతృత్వంలో సరికొత్త శక్తిగా ఏపీ





**21వ శతాబ్దం భారతదేశానిదే కర్నూలు 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' సభలో ప్రధాని మోదీ**

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 16:** చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం సరికొత్త శక్తిగా అవతరించబోతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు. దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో అవకాశాలు, సామర్థ్యాల్ని ప్రపంచమంతా గమనిస్తోందన్నారు. 2రోజుల కిందటే గూగుల్ పెద్ద పెట్టుబడిని ప్రకటించిందని, దేశంలో మొదటి ఏఐ (కృత్రిమ మేధ) హబ్ నిర్మించబోతోందని గుర్తు చేశారు. రాష్ట్రంలో తయారీ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని.. ఆత్మనిర్భర భారత్ కల సాకారానికి ఇది చేదోడవుతుందని కొనియాడారు. కర్నూలులో గురువారం నిర్వహించిన 'సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్' బహిరంగ సభలో పాల్గొన్న మోదీ.. రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

## జోర్డాన్ బాధితులొస్తున్నారు.. అధైర్యపడొద్దు

### కుటుంబసభ్యులకు హరీశ్‌రావు భరోసా



హైదరాబాద్: జోర్డాన్‌లో చిక్కుకున్న 12 మంది తెలంగాణ గల్ఫ్ కార్మికులు ఈ నెల 23న హైదరాబాద్‌కు చేరుకుంటారని, ఎవరూ అధైర్యపడొద్దని వారి కుటుంబసభ్యులకు భారాస మాజీ మంత్రి టి.హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. జోర్డాన్ బాధిత కుటుంబసభ్యులతో గురువారం ఆయన ఫోన్‌లో మాట్లాడారు. 'జోర్డాన్‌లో చిక్కుకున్న తెలంగాణ కార్మికుల సమస్యపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ల దృష్టికి తీసుకెళ్లాం. భారాస రాజ్యసభ సభ్యుడు సురేశ్‌రెడ్డి భారత విదేశీ

-మిగతా 2లో



## సమానత్వం రాజ్యాంగం ద్వారా వస్తుంది

### మల్లోజులకు మహా గౌరవం ఇచ్చిన మరాఠీ ప్రభుత్వం..

- విప్లవకారుల లొంగుబాటుకు విప్లవ విత్తనాలు నాటింది తారక్క..
- మావోయిస్టుల శాకం ముగిసింది. ఇప్పుడు మిగిలింది అర్బన్ మావోయిజం మాత్రమే.
- అభివృద్ధి, పరిపాలన జంట వ్యూహంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హెూంమంత్రి అమిత్ షాలు సరికొత్త చరిత్ర సృష్టించారు.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :** నాలుగున్నర దశాబ్దాల నిషేధిత మావోయిస్ట్ ఉద్యమంలో రాడికల్ విద్యార్థిగా ప్రస్థానం మొదలు పెట్టీ దళ సభ్యుడిగా, దళ కమాండర్, గాడ్చిరోలి, దండకారణ్యం ప్రతినిధిగా చివరకు మావోయిస్ట్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడిగా దేశ స్థాయిలో మోస్ట్ వాంటెడ్ నక్సల్ గా మల్లోజుల వేణుగోపాల్ నిలిచారు. నంబల కేశవ్ రావు మృతి అనంతరం పార్టీ జనరల్ సెక్రటరీ పదవి కేటాయింపులో ఏర్పడిన విబేధాల కారణంగా మల్లోజుల లొంగిపోతున్నట్లు కౌంటర్ ఎన్కౌంటర్ లా సాగుతున్న ఆరోపణలతో ఆ పార్టీ కరపత్రాల పరంపర ప్రవాహంలా మారింది. ఈ క్రమంలో సింగరేణి కోల్ బెల్ట్ మొదలు తెలంగాణ రాష్ట్రం, దండకారణ్యం కేంద్రంగా మావోయిస్ట్ పార్టీ మల్లోజుల వేణుగోపాల్ పై అగ్రకులం, అగ్రహారం అంటూ తీవ్రమైన పస లేని ఆరోపణలు చేయడంతో ఆ పార్టీ పై సానుభూతికి బదులుగా ప్రజల్లో ఏవగింపుకు దారులు వేసుకుంది. ఏసీ గదిలో ఉండే విలాసవంతమైన జీవనశైలికి చెందినవారు మొదలు మావోయిస్టుల ఉద్యమం పై అవగాహన

-మిగతా 2లో

## ప్రతి గింజనూ కొంటాం

### కొనుగోలు సమయంలోనే సన్న వడ్లకు రూ.500 బోనస్ కూడా





**స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత**

- నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో స్థానిక రిజర్వేషన్లు 50 శాతానికి పెంపు
- మెట్రో రైలుపై అధ్యయనానికి ఉన్నత స్థాయి కమిటీ
- రాష్ట్రంలో హ్యామ్ విధానంలో రూ.10,547 కోట్లతో.. 5,566 కి.మీ. రోడ్ల నిర్మాణం
- డిసెంబరు 1 నుంచి 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలు
- రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు
- వివరాలను వెల్లడించిన మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,నీలగిరి వార్త అక్టోబర్ 16:** వర్షాకాలం పంట దిగుబడిలో ప్రతి ధాన్యం గింజనూ కొనుగోలు చేయాలని రాష్ట్ర మంత్రి వర్గం నిర్ణయించింది. కొనుగోలు సమయం లోనే సన్నవడ్లకు రూ.500 బోనస్ కూడా చెల్లించాలని తీర్మానించింది. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం సమావేశమైన మంత్రివర్గం పలు ముఖ్యమైన అంశాలపై చర్చించి, కీలక నిర్ణయాలు తీసుకుంది. ఈ సమావేశానికి మంత్రి కొండా సురేఖ మినహా మిగిలిన మంత్రులందరూ హాజరయ్యారు. సమావేశం అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి, ఎంపీ బలరాంనా యక్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. "ఈసారి వర్షాకాలంలో కనీవినీ ఎరుగని రీతిలో వరిపంట దిగుబడి రాబోతోంది. ప్రాథమిక అంచనాల ప్రకారం.. 1.48 కోట్ల టన్నుల ధాన్యాన్ని రైతన్నలు పండించారు. దేశంలో ఇప్పటి వరకూ ఏ రాష్ట్రంలో కూడా.. ఆనాటి ఉమ్మడి ఏపీలో సైతం ఇంత పెద్దఎత్తున వరి దిగుబడి రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కృషి ఇందులో కనిపిస్తుంది. ఈ సీజన్‌లో 80 లక్షల టన్నులకు పైగా ధాన్యాన్ని సేకరించాల్సి ఉంది. కేంద్రాన్ని సంప్రదించినప్పుడు.. 50 లక్షల టన్నులు మాత్రమే తీసుకోగలమని తెలిపింది. కనీసం మరో 15 లక్షల టన్నులు తీసుకోవాలని మన అధికారులు అభ్యర్థించారు. కేంద్రం సహకరించినా.. సహకరించకపోయినా.. రైతు పండించిన ప్రతి గింజనూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు క్యాబినెట్ ఆదేశాలు

-మిగతా 2లో

## నన్ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతోంది

### మంత్రి కొండా సురేఖ

2లో

### భట్టి, మీనాక్షి, మహేశ్‌కుమార్‌గౌడ్‌లతో భేటీ

వివాదంపై మీడియాతో మాట్లాడొద్దన్న ఏఐసీసీ ఇన్‌ఛార్జి



# 42% రిజర్వేషన పిటిషన్ కొట్టివేత

-మొదటి పేజీ తరువాయి

రిజర్వేషన్ల పెంపుకోసం జీవో ఎందుకు జారీచేసిందని ప్రశ్నించింది. ప్రత్యేక పరిస్థితుల్లో రిజర్వేషన్లు 50%కి మించి పెంచుకోవడానికి ఇందిరాసాహ్ని కేసులో సుప్రీంకోర్టు వెసులుబాటు కల్పించిందన్న వాదనలతో విభేదించారు.ఆ తీర్పులోని వెసులుబాట్లు 15(4), 16(3) (విద్య, ఉద్యోగాలు)కి వర్తిస్తాయి తప్పితే వాటిని ఆర్టికల్ 243 (స్థానిక సంస్థలు)కి వర్తింపచేయకూడదని కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ఒకవేళ మినహాయింపులుంటే అవి గిరిజనులు, గిరిజన ప్రాంతాలకు మాత్రమే వర్తిస్తాయని కోర్టు ఇదివరకే స్పష్టత ఇచ్చిందని జస్టిస్ విక్రమ్‌నాథ్ పేర్కొన్నారు. ఇప్పుడు ఈ కేసును కొట్టేస్తే రిజర్వేషన్లను 50%కి పరిమితం చేసినట్లవుతుందన్న వాదనలతోనూ జస్టిస్ విక్రమ్‌నాథ్ విభేదించారు. ఆర్టికల్ 243 విషయంలో ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఇదివరకే స్పష్టత ఇచ్చినప్పుడు, దాన్ని కాదని ఇప్పుడు కొత్త నిర్వచనం ఇవ్వమంటారా? అని జస్టిస్ సందీప్‌మెహతా రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదిని ప్రశ్నించారు. రాష్ట్రంలో సర్వే (కులగణన) చేసినట్లు చెప్పినా కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు.. రిజర్వేషన్లు 50%కి మించి వెళ్లడానికి అనుమతివ్వదని వ్యాఖ్యానించారు.

### కోర్టులో వాదనలు సాగాయిలా...

సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ (రాష్ట్ర ప్రభుత్వం తరపున): రిజర్వేషన్ల పెంపు అంశం రాష్ట్ర ప్రభుత్వ విచక్షణాధికారం, విధాన నిర్ణయం. దీనిపై చేసిన బిల్లులు మార్చిలో గవర్నర్‌కు పంపితే వారం తర్వాత ఆయన వాటిని రాష్ట్రపతికి ప్రతిపాదించారు. ఇప్పటివరకూ రాష్ట్రపతి, గవర్నర్‌లు ఆమోదముద్ర వేయలేదు. అందువల్ల ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం మూడునెలల్లోపు ఆమోదం తెలపకపోతే ఇద్దరూ వాటికి ఆమోదం తెలిపినట్లు మేం భావిస్తున్నాం. పంచాయతీరాజ్ చట్టసవరణ పెండింగ్‌లో ఉన్నప్పటికీ దాని స్థానంలో తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ఇప్పుడు అమల్లో ఉంది. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం వారికి రిజర్వేషన్లను 42%కి పెంచుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లులకు అన్ని పార్టీలూ ఏకగ్రీవంగా మద్దతు పలికాయి. ఎమ్మెల్యేలంతా ఆమోదం తెలపడం అసాధారణం. దీన్ని పరిగణనలోకి తీసుకోవాలి. కులగణన ఆధారంగానే రిజర్వేషన్లు పెంచినట్లు రాష్ట్ర ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. అయితే రాష్ట్ర ప్రభుత్వ వాదనలను లిఖితపూర్వకంగా దాఖలుచేయకముందే హైకోర్టు స్టే ఇచ్చింది. ఎలాంటి కారణాలూ చెప్పలేదు. గవలీ కేసులో సుప్రీంకోర్టు చెప్పిన ట్రిపుల్‌టెస్ట్‌ను సంతృప్తిపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం లేదని మాత్రమే పేర్కొంది. పైగా రిజర్వేషన్లు లేకుండా ఎన్నికలకు వెళ్లాలంది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం జారీచేసిన జీవోపై స్టే విధించకపోతే సరిదిద్దుకోలేని పరిణామాలు జరుగుతాయని హైకోర్టు పేర్కొంది. ఒకవేళ కోర్టు చెప్పినట్లు సరిదిద్దలేని పరిణామాలు తలెత్తినా దాని కారణంగా ఎందుకు స్టే ఇవ్వాలి? అని అడుగుతున్నాం.

### 50% పరిమితి అన్నది అపోహ మాత్రమే

రిజర్వేషన్లపై 50% పరిమితి అన్నది కేవలం అపోహ. ప్రత్యేక పరిస్థితుల్లో 50%కి మించొచ్చని ఇందిరాసాహ్ని జడ్జిమెంట్ చెప్పింది. తమిళనాడులో రిజర్వేషన్లు 50% మించాయి.10% ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల రాజ్యాంగబద్ధతను కూడా సుప్రీంకోర్టు సమర్థించింది. కచ్చితమైన డేటా ఆధారిత ప్రాతిపదిక ఉంటే రిజర్వేషన్లు పెంచుకోవచ్చని గతంలో సుప్రీంకోర్టు పేర్కొంది. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయంగా కులగణన నిర్వహించి సమగ్రంగా లెక్కలు తేల్చింది. దాని ఆధారంగా మేం చేసి పంపిన బిల్లులను గవర్నర్ పెండింగ్‌లో పెట్టారు. ఆ తర్వాత మేం పంచాయతీరాజ్ చట్టంలో సవరణలు చేస్తూ పంపిన బిల్లును కూడా పెండింగ్‌లో ఉంచారు. ఆయనపై ఉన్న గౌరవంతో కొన్నాళ్లు వేచిచూశాం. ఆ తర్వాత ఆర్డినెన్స్ జారీచేశాం.

### గోపాల్ శంకర్‌నారాయణన్ (ప్రతివాది గోరేటి వెంకటేశ్ తరఫున):

సింఘ్వీ వాదించినట్లుగా బిల్లులకు సంబంధించిన ప్రక్రియలన్నీ సరిగానే ఉన్నాయి.. కానీ బీసీ రిజర్వేషన్లను 42%కి పెంచడం వల్ల రాష్ట్రంలో మొత్తం రిజర్వేషన్లు 67%కి వెళ్తున్నాయన్న విషయాన్ని మాత్రం పరిగణనలోకి తీసుకోండి. కృష్ణమూర్తి కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగంలోని 243డి, 243టిలను సమీక్షించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50%కి మాత్రమే పరిమితం కావాలని విస్పష్టంగా చెప్పింది. ఇందిరాసాహ్ని తీర్పులో ప్రత్యేక పరిస్థితుల్లో 50%కి మించి వెళ్లొచ్చన్న నిబంధన కూడా రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్‌లోని గిరిజన ప్రాంతాలకు తప్పితే సాధారణ ప్రాంతాలకు కాదు. కొన్ని రాష్ట్రాలు కొన్ని రిజర్వేషన్లను పెంచి ఇప్పుడున్న కోటాలను తగ్గించడాన్ని సుప్రీంకోర్టు తప్పు పట్టింది. తెలంగాణ చేసిందీ అలాంటిదే. 50%కి మించి రిజర్వేషన్లు అమలు చేయడం ఆమోదయోగ్యంకాదని మహారాష్ట్ర కేసులో సుప్రీంకోర్టు, మధ్యప్రదేశ్ కేసులో అక్కడి హైకోర్టు చెప్పాయి.తెలంగాణ ప్రభుత్వం దాన్ని విస్మరించింది.

### సీనియర్ న్యాయవాది వివేక్‌రెడ్డి (ప్రతివాది బుట్టెంగారి మాధవరెడ్డి తరఫున):

కిషన్‌రావ్ గవలీ కేసులో సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం ట్రిపుల్‌టెస్ట్ ఖరారుచేసి ఎట్టి పరిస్థితుల్లోనూ రిజర్వేషన్లు 50%కి మించకూడదని చెప్పింది. ఎస్సీలకు కూడా మినహాయింపునివ్వలేదు. ప్రభుత్వం పాస్‌చేసి పంపిన బిల్లులను ఆమోదించకుండా రాష్ట్రపతి, గవర్నర్లు జాప్యంచేస్తే.. కోర్టులకెళ్లి ఉత్తర్వులు కోరాలి. తమిళనాడు ప్రభుత్వం అలానే ప్రత్యేక ఉత్తర్వులు తెచ్చుకొంది. ఇక్కడ తెలంగాణ ప్రభుత్వం అలాంటి ప్రయత్నాలేమీ చేయలేదు. రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు 50% పరిమితి విధించినప్పుడు అందుకు అతీతంగా తానెలా ఆమోదం తెలుపుతానని తెలంగాణ ప్రభుత్వాన్ని రాష్ట్రపతి ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తాము పంపిన బిల్లులకు రాష్ట్రపతి ఆమోదించినట్లుగానే భావిస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకూ ఆ బిల్లును నోటిఫై చేయలేదు.



# ఇద్దరు పిల్లల నిబంధన తొలగింపు

-మొదటి పేజీ తరువాయి

దశను క్షుణ్ణంగా పరిశీలించేందుకు సీఎస్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు" అని మంత్రి పొంగులేటి తెలిపారు.

### మరిన్ని నిర్ణయాలు

- 5,566 కి.మీ ఆర్‌అండ్‌బీ రోడ్లను రూ.10,547 కోట్లతో హైామ్ మోడల్‌లో అభివృద్ధి చేయాలని నిర్ణయం
- మద్దతు ధరతోపాటు సన్నవడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- కృష్ణా- వికారాబాద్ రైలుమార్గం కోసం భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయం భరించేందుకు కేబినెట్ తీర్మానం
- భద్రాద్రి జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్‌యార్డ్‌కు భూ కేటాయింపు
- ఎలివేటెడ్ కారిడార్లకు సంబంధించి రక్షణశాఖ భూములకు ప్రత్యామ్నాయంగా 435.08 ఎకరాలు ఇవ్వాలని నిర్ణయం



# జోర్డాన్ బాధితులొస్తున్నారు .. అధైర్యపడొద్దు

-మొదటి పేజీ తరువాయి

వ్యవహారాలశాఖ అధికారులతో మాట్లాడారు. మరోవైపు సంబంధిత కంపెనీ ప్రతినిధులతోనూ చర్చలు జరపగా పెనాల్టీ చెల్లించి వారిని తెలంగాణకు తీసుకెళ్లడానికి అంగీకరించింది' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

### రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తం: ఆర్ఎస్ ప్రవీణ్

రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తమైందని, కమీషన్ల కోసం మంత్రులు ఒకరి మీద ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని భారాస నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. 'నిన్న రాత్రి నుంచి హైదరాబాద్‌లో హైడ్రామా నడుస్తోంది. మంత్రి నివాసం నుంచి నిందితుడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు బయటకు తీసుకురాలేక పోయారు. మంత్రికి సంబంధించిన వ్యక్తిపై కనీసం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు' అని పేర్కొన్నారు

# ప్రతి గింజనూ కొంటాం

-మొదటి పేజీ తరువాయి

జారీచేసింది. కొనుగోలు కేంద్రాల వద్ద రెవెన్యూ, పౌర సరఫరా, రవాణా శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి.. మద్దతు ధరతో పాటు.. సన్నధాన్యానికి బోనస్ రూ.500 వెంటనే రైతుల ఖాతాల్లో జమచేయాలని మంత్రివర్గం తీర్మానించింది. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని, ప్రతి కేంద్రం పర్యవేక్షణ, సమన్వయానికి ఒక్కో అధికారికి ప్రత్యేక బాధ్యతలు అప్పగించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

### మెట్రో రైలుపై సుదీర్ఘ చర్చ...

హైదరాబాద్ మెట్రో రైలుపై క్యాబినెట్ సుదీర్ఘంగా చర్చించింది. మెట్రో విస్తరణ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించింది. మెట్రో 2 ఎ, 2 బి విస్తరణకు అడ్డంకిగా మారిన మొదటి దశను.. పీపీపీ మోడల్‌లో నిర్వహిస్తున్న ఎల్‌అండ్‌టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంపై దీర్ఘంగా చర్చించింది. స్వాధీనంలో ముడిపడిన అంశాలన్నింటినీ లోతుగా అధ్యయనం చేసేందుకు ఉన్నతాధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి(సీఎస్) ఛైర్మన్‌గా.. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి, ఎంఏయూడీ కార్యదర్శి, లా సెక్రెటరీ, మెట్రో రైలు ఎండీ, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ అడ్వయిజర్ సభ్యులుగా ఈ కమిటీలో ఉంటారు. కమిటీ.. నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి అందిస్తుంది. మంత్రివర్గ ఉపసంఘం చేసే సిఫార్సుల ఆధారంగా మెట్రోను ఎల్‌అండ్‌టీ నుంచి స్వాధీనం చేసుకునే విషయంలో తుది నిర్ణయం తీసుకోవాలని మంత్రివర్గం తీర్మానించింది.

- స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీకి గత ప్రభుత్వంలో ఇద్దరు పిల్లల నిబంధన ఉండేది. అంతకు మించి సంతానమున్న వారు పోటీ చేసేందుకు అనర్హులనే నిబంధనపై మంత్రివర్గం పునరాలోచన చేసింది. రాష్ట్రంలో జనాభా నియంత్రణ కట్టుదిట్టంగా అమలవుతున్న తరుణంలో.. ఈ గరిష్ఠ నిబంధనను అమలుచేయాల్సిన అవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఈ నిబంధనను ఎత్తివేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

### మరికొన్ని తీర్మానాలు

- హుజూర్‌నగర్, కొడంగల్, నిజామాబాద్‌లలో అధునాతన సౌకర్యాలతో అగ్రికల్చర్ కాలేజీల ఏర్పాటు.
- రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా డిసెంబరు 1 నుంచి 9 వరకు 'ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాల' నిర్వహణ. ఏర్పాట్లపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు.
- భద్రాద్రి జిల్లా జూలూరుపాడులో ఏన్కూర్ మార్కెట్ యార్డ్‌కు పది ఎకరాల భూమి కేటాయింపు.
- నల్సార్ న్యాయ విశ్వ విద్యాలయానికి ఇప్పుడున్న చోటే అదనంగా 7 ఎకరాల భూమి కేటాయింపు. ఈ వర్సిటీ అడ్మిషన్లలో ఇప్పుడు తెలంగాణ స్థానికులకు ఉన్న 25 శాతం సీట్ల రిజర్వేషన్ 50 శాతానికి పెంపు.
- రోడ్లు భవనాల శాఖ పరిధిలో రూ.10,547 కోట్ల వ్యయంతో.. 5,566 కి.మీ. రోడ్ల నిర్మాణానికి హ్యామ్ విధానంలో టెండర్లను పిలవడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. జాతీయ రహదారులు, జిల్లా కేంద్రాలు, మండల కేంద్రాలు, పర్యాటక ప్రాంతాలు, ఇతర రాష్ట్రాలతో అనుసంధానమయ్యే రహదారులకు సంబంధించి అభివృద్ధి, విస్తరణ పనులు చేపడతాం. గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన రోడ్లను బాగు చేస్తాం.
- ప్యారడైజ్ జంక్షన్ నుంచి శామీర్‌పేట ఓఆర్ఆర్, ప్యారడైజ్ జంక్షన్ నుంచి డెయిరీఫాం రోడ్ వరకు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణంలో రక్షణశాఖ భూములు వినియోగించుకుంటున్నందున వారికి ప్రత్యామ్నాయంగా 435.08ఎకరాల భూములను అప్పగిస్తూ క్యాబినెట్ తీర్మానం చేసింది.
- కృష్ణా-వికారాబాద్ బ్రాడ్‌గేజ్ రైలు మార్గం నిర్మాణానికి సంబంధించి 845 హెక్టార్ల భూ సేకరణకు అయ్యే రూ.438 కోట్ల వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

### కొండా సురేఖ అంశం టీ కప్పులో తుపాను లాంటిది

మన్ననూర్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి సంబంధించి.. రిజర్వు ఫారెస్టులో రూ.7,500 కోట్ల వ్యయంతో.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో 75 కి.మీ. పొడవుతో.. హై లెవల్ ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఆమోదం. మొత్తం వ్యయంలో మూడోవంతు రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు అంగీకరిస్తూ మంత్రిమండలి తీర్మానించింది" అని పొంగులేటి వివరించారు. క్యాబినెట్ భేటీకి సురేఖ హాజరు కాని అంశంపై విలేకరులు ప్రశ్నించగా.. "ఆ చర్చ ఏమీ జరగలేదు. అది చిన్న అంశం. టీ కప్పులో తుపాను లాంటిది. కొందరు సముద్రంలో తుపానులాగా సృష్టించారు. త్వరలోనే అన్నీ సర్దుకుంటాయి" అని పొంగులేటి నవ్వుతూ సమాధానమిచ్చారు. 23న జరగనున్న మంత్రివర్గ సమావేశంలోనే శ్రీశైలం ఎడమగట్టు కాలువ(ఎస్.ఎల్.బి.సి.) సొరంగ మార్గం పనిని ఉన్న గుత్తేదారుతోనే చేయించడమా.. లేదా కొత్త గుత్తేదారుకు అప్పగించడమా.. అన్న దానిపై చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలిసింది.

# 15 ఏళ్లు బలంగా ఉండాలి



కర్నూలు: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఒక కర్మయోగి, ఏ ఫలితాలు ఆశించకుండా దేశ సేవే పరమావధిగా పనిచేస్తున్నారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగసభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడారు. "ప్రధాని మోదీ దేశాన్ని మాత్రమే కాదు.. రెండు తరాలను నడుపుతున్నారు. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్ తీసుకువచ్చారు. దేశ జెండా ఎంత పౌరుషంగా ఉంటుందో.. అలాగే దేశ పటాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు. కూటమి 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలి. ఇబ్బందులు ఉన్నా.. ఏమున్నా తట్టుకుని నిలబడాలి. ఒక తరం కోసం ఆలోచించే నాయకులు సీఎం చంద్రబాబు. ప్రధాని, సీఎం నాయకత్వంలో అందరం సమష్టిగా పనిచేస్తాం. వచ్చే తరం ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్తాం" అని పవన్ అన్నారు.

# నన్ను ఇబ్బంది పెట్టే ప్రయత్నం జరుగుతోంది మంత్రి కొండా సురేఖ

### భట్టి, మీనాక్షి, మహేశ్‌కుమార్‌గౌడ్‌లతో భేటీ

### వివాదంపై మీడియాతో మాట్లాడొద్దన్న ఏఐసీసీ ఇన్‌ఛార్జి



పార్టీలో, ప్రభుత్వంలో తనను ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నం జరుగుతోందని మంత్రి కొండా సురేఖ కాంగ్రెస్ ముఖ్యనాయ కులను కలిసి చెప్పినట్లు తెలిసింది. మంత్రి ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను తొలగించడం, బుధవారం రాత్రి అతడి కోసం పోలీసులు తన ఇంటికి వెళ్లిన నేపథ్యంలో.. గురువారం జరిగిన మంత్రివర్గ సమావేశానికి సురేఖ హాజరు కాలేదు. బదులుగా ఆమె ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లతో సమావేశమయ్యారు. సూర్యాపేట జిల్లాలోని డక్కన్ సిమెంట్స్ కంపెనీ యాజమాన్యాన్ని సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్ బెదిరించినట్లు మరో మంత్రి ఉత్తమ్ సీఎంకు, మీనాక్షికి చెప్పడంతో.. తగు చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. సుమంత్ కోసం గాలించిన పోలీసులు.. అతడు జూబ్లీహిల్స్‌లోని మంత్రి సురేఖ ఇంట్లో ఉన్నట్లు తెలుసుకుని అక్కడకు వెళ్లడం సంచలనంగా మారింది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన సురేఖ.. హైదరాబాద్‌లోనే ఉన్నా మంత్రివర్గ సమావేశానికి వెళ్లకుండా కుమార్తె సుస్మితతో కలిసి తొలుత ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో భేటీ అయ్యారు. తర్వాత ఆమె మీడియాతో మాట్లాడతారని తెలియడంతో మీనాక్షి ఫోన్ చేసి వారించారు. కలిసి చర్చిద్దామని.. వివాదం గురించి మీడియాతో ఏమీ మాట్లాడవద్దని సూచించారు. దీంతో సురేఖ తన కుమార్తెతో కలిసి ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు వెళ్లి మీనాక్షి, మహేశ్‌కుమార్‌గౌడ్‌లతో సమావేశమయ్యారు.





# సమానత్వం రాజ్యాంగం ద్వారా వస్తుంది

-మొదటి పేజీ తరువాయి

లేని వారు, ఉద్యమంపై అపారమైన దృష్టి ఉన్న వారు, మాజీ మావోయిస్టులు, దేశ వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ప్రజలు అందరు మావోయిస్టులు లొంగుబాటు కోరుకున్నారు నేటికి కోరుకుంటున్నారు. ఒకే మాట ఒకే బాట అంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు లొంగుబాటుకు ఎర్ర తివాచీలు పర్చడంతో లొంగిపోతున్న మావోయిస్టుల సంఖ్య అధికంగా పెరుగుతుపోతుంది. గడ్చిరోలీ లోనీ పోలీస్ హెడ్ క్వార్టర్స్ షాహిద్ పాండు అలాం ఆడిటోరియంలో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి, వివేక్, అభయ్, సోనూ నేతృత్వంలో పది మంది సీనియర్ క్యాడర్ సహా 61 మంది ఆయుధాలతో లొంగిపోవడం మావోయిస్ట్ చరిత్రలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం. లొంగిపోయిన మావోయిస్టులకు ముఖ్యమంత్రి ఫడ్నవీస్ రాజ్యాంగ పుస్తకం అందజేశారు. వేణుగోపాల్ ను ప్రేమపూర్వకంగా చిరునవ్వుతో ముఖ్యమంత్రి స్వాగతం పలకడం మహా గౌరవం ఇవ్వడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అదే వేదిక పై వేణుగోపాల్ సతీమణి మాజీ మావోయిస్ట్ తారాక్క ఏది అంటు? ముఖ్యమంత్రి అడగటం వేదిక మీదికి ప్రత్యేకంగా ముఖ్యమంత్రి ఆహ్వానించి పుష్పగృచ్ఛం అందించడం విశేషం. గడిచిన నాలుగు ఐదు నెలలుగా వేణుగోపాల్ లొంగుబాటు కోసం ఛత్తీస్ ఘడ్, తెలంగాణ, మహారాష్ట్ర ప్రభుత్వాలు పోలీస్ వ్యవస్థలు పోటనుపోటీ పడుతుండగా సోమవారం మధ్య రాత్రి భమ్రాగఢ్ లోని ఫోడేవాడ గ్రామంలో మరాఠీ పోలీసులకు వేణుగోపాల్ లొంగిపోయారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేందర్ ఫడ్నవీస్ మాట్లాడుతు మల్లోజుల వేణుగోపాల్ నాయకత్వంలో సర్వంచ, ఆలపల్లి, అహేరి, పెరిమిలి, చమోర్షి, తిపాఘర్ ప్రాంతాలలో దళాలు ఏర్పడ్డాయి అని కొన్ని దళాలకు వేణుగోపాల్ కర్త కర్మ అని అన్నారు. వేణుగోపాల్ పూర్వీకులు నాగపూర్ కేంద్రంగా జరిగిన స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న చరిత్ర ఉందని అన్నారు. వేణుగోపాల్ సోదరుడు కోటేశ్వరరావు ఎన్కౌంటర్ లో మృతి చెందారని అన్నారు. చంద్రపూర్, గడ్చిరోలీ, భండారా, గోండియాలకు సరిహద్దులుగా ఉన్న ఛత్తీస్ ఘడ్, జార▯ండ్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ లను దండకారణ్యం స్థావరంగా చేసుకొని మావోయిస్టులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను వ్యతిరేకిస్తు అభివృద్ధికి ఈ ప్రాంతలను దూరం చేయడంలో మావోయిస్టులు గతంలో పై చెయ్ సాధించారని అన్నారు. మావోయిస్ట్ ఉద్యమానికి మాస్టర్ మైండ్ అని పేరు పొందిన కొండపల్లి సీతారామయ్య 1980 పి.డబ్ల్యూ.జి ని ఏర్పాటు చేసి యువతను టార్గెట్ చేశారని తమ ఉద్యమం కోసం ఎంతోమంది ఆదివాసి అమాయకులను వ్యవస్థకు వ్యతిరేకంగా తయారు చేశారని సమాజం పట్ల సరియైన అవగాహన లేక చాలమంది అమాయక గిరిజన ప్రజలు ఉద్యమానికి ఆకర్షించబడ్డారు అని అన్నారు. ఇప్పుడు మహారాష్ట్ర రాష్ట్రం నక్సల్ ఫ్రీ రాష్ట్రం అని అన్నారు. ఇక్కడ ఇప్పుడు ఒక దళం మాత్రమే ఉందని వారు యువకులు అని త్వరలో వారు కూడా లొంగిపోతారని వారికోసం ప్రభుత్వ స్వాగత ద్వారాలు తెరిచి ఉన్నాయి అని అన్నారు. చంపడం ప్రభుత్వ ఉద్దేశం కాదని మార్పు కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం సాధిస్తామని అమాయక గిరిజనులను, ప్రజలను చంపితే ప్రభుత్వ బలగాలు సమాధానం చెబుతాయి అని అన్నారు. విప్లవకారుల లొంగుబాటుకు విప్లవ విత్తనాలు నాటిన తారక్కను అభినందిస్తూ తమ సహకారం మరువలేనిది స్త్రీ మూర్తికి అభినందనలు తెలిపారు. తను మాట ఇస్తున్న అని లొంగిపోయిన మావోయిస్టులకు పునరావాసం, ఉపాధి, మంచి జీవితం ఉంటుందని అన్నారు. ప్రస్తుతం గాడ్చిరోలిలో పెద్ద సంఖ్యలో ఇల్లు



నిర్మించి ఇచ్చినట్లు తెలిపారు. ఇప్పుడు భారత్ లో మావోయిస్టులు శకం ముగిసిందని స్పష్టం చేస్తు ఇక మిగిలింది అర్బన్ మావోయిజం మాత్రమే అని దేశంలో అపోహలు, అలజడిలు, అల్లర్లు సృష్టించేందుకు కొందరు తెలంగాణ రాష్ట్రం నుండి ఢిల్లీ వరకు కుట్రలు చేస్తున్నారు అని అన్నారు. త్వరలో అర్బన్ మావోయిస్టులు ముగింపుకు కేంద్రం శ్రీకారం చుడుతున్నట్లు ఆగ్రహంగా తెలిపారు. గతంతో పోల్చితే గడిచిన పదేళ్లలో అభివృద్ధి, పరిపాలనలో అనేక మార్పులు వచ్చాయని ప్రపంచ దేశాలతో నేడు మనం పోటీపడుతున్నమని ఇందుకు కారణం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షాల నాయకత్వం అని అన్నారు. ఇప్పుడు గాడ్చిరోలిలో మరో విప్లవం వస్తుందని ఆది పారిశ్రామిక విప్లవం అని ఆది అభివృద్ధితో పాటు ఆదివాసి జీవనశైలికి అద్దం పడుతుందని ఆదివాసీలు అగ్రగామిగా అవకాశాలను అందిస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం పెద్దపల్లి జిల్లాలో పుట్టిన మల్లోజుల వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్రంలో కాకుండా తమ రాష్ట్రంలో లొంగిపోవడం వెనుక కారణం ఏమిటి అని అనంతరం మీడియా సమావేశంలో ప్రతినిధి అనిల్ భగత్ అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి ఫడ్నవీస్ సమాధానం. బీజేపీ ప్రభుత్వం అంటే నమ్మకం అరవై ఏళ్లుగా ప్రభుత్వాలను శత్రువులుగా భావించిన నక్సల్స్ లో సైతం తాము నమ్మకం కలిగించినట్లు తెలిపారు. తమ ప్రభుత్వం పై విశ్వాసం నమ్మకంతో లొంగుబాటులా పరంపర మొదలైంది అని తెలంగాణ ప్రభుత్వం పై వేణుగోపాల్ కు నమ్మకం లేకుండా పోయింది అని అన్నారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, ముఖ్యమంత్రి ఫడ్నవీస్ లు మావోయిస్టుల లొంగుబాటుకు కలిపించిన వెసులుబాటు దేశ పరిపాలనలో గొప్ప చరిత్రగా నిలిచిపోతుంది. తెలంగాణ ప్రజల తరపున ప్రధాని మోదీ హోంమంత్రి అమిత్ షా ముఖ్యమంత్రి ఫడ్నవీస్ లకు ధన్యవాదాలు తెలుపుదాం..

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
17.10.2025

# టార్గెట్ నవీన్ యాదవ్? జూబ్లీహిల్స్ లో బీఆర్ఎస్ అస్త్రంఇదేనా?

ప్రత్యర్థిఅభ్యర్థినవీన్‌యాదవ్‌రౌడీ షీటర్‌అన్నఅంశమేప్రధానఅస్త్రం?

బీసీలకురిజర్వేషన్ ప్రాధాన్యతాంశం గా కాంగ్రెస్ బీసీఅభ్యర్థితోరంగంలోకి?

ఇక్కడ బీఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యే ప్రధానపోటీ అన్నప్రచారం?

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు రసవత్తరంగా సాగుతున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మృతితో వచ్చిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆయన సతీమణి మాగంటి సునీత కు బీఆర్ఎస్ టికెట్ కేటాయించింది.

**ఇక్కడ బీఆర్ఎస్,కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యే ప్రధాన పోటీ అన్న ప్రచారం?**

అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఐతే ఇక్కడ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యే ప్రధానంగా పోటీ ఉంటుందని భావిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలకు ఈ ఎన్నికలు ప్రతిష్టాత్మకంగా మారాయి. గత ఎన్నికల్లో కాంగ్రెస్ రాష్ట్రవ్యాప్తం గా విజయం సాధించి అధికారం చేపట్టినప్పటికీ హైదరాబాద్ లో మాత్రం ఒక సీటు గెల్వలేకపోయింది అదే సమయంలో రాష్ట్రంలో ఓటమి పాలయినప్పటికీ హైదరాబాద్ లో మాత్రం బీఆర్ఎస్ అన్ని స్థానాలను గెలుచుకుంది.

**ప్రత్యర్థి అభ్యర్థి నవీన్‌యాదవ్ రౌడీ షీటర్ అన్న అంశమే ప్రధాన అస్త్రం?**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే గోపినాథ్ మృతితో ఆ స్థానాన్ని తిరిగి దక్కించుకోవడానికి బీఆర్ఎస్ పూర్తి స్థాయిలో ప్రయత్నం చేస్తోంది. ఇందులో భాగంగా అన్ని పార్టీల కంటే ముందే తన ప్రచారాన్ని ప్రారంభించింది. నియోజకవర్గంలో అధికారంలో ఉన్నపుడు పార్టీ చేసిన అభివృద్ధితో పాటు దివంగత ఎమ్మెల్యే గోపినాథ్ చేసిన అభివృద్ధి, ఆయనకు ప్రజల్లో ఉన్న అభిమానాన్ని పార్టీ అనుకూలంగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తోంది. దానితో పాటు ఆయన మరణంతో కొంత సానుభూతి కూడా కలిసి వచ్చే అవకాశం ఉంది. ఇదే సమయంలో ప్రత్యర్థి అభ్యర్థి నవీన్‌యాదవ్ పై ఉన్న ఆరోపణలను ప్రచారాస్త్రంగా మలుచుకోవడానికి బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా నవీన్‌యాదవ్ తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ పై నేటికి జూబ్లీహిల్స్ పోలస్‌స్టేషన్‌లో ఉన్న రౌడీషీటును ప్రధాన అస్త్రంగా ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేస్తోంది. 1998 లోనే శ్రీశైలం యాదవ్ పై రౌడీ అనే ముద్ర ఉంది. ఆ రౌడీషీటర్ కొడుకే జూబిలీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేస్తున్న నవీన్ యాదవ్. అని ఇలాంటి రౌడీలని రాజకీయాల్లో గెలిపిస్తే ప్రజల ఆస్తులకి ప్రాణాలకే ప్రమాదం అంటూ ఆ పార్టీ ప్రచారం చేయనుంది. శ్రీశైలం యాదవ్ పై 9 హత్య కేసులు నేటికి కోర్టులో పెండింగ్‌లో ఉన్నాయనే ప్రచారం ఉంది. అలాగే నవీన్‌యాదవ్ సోదరుడి భార్య కూడా ఆయనపై ఆరోపణలు చేస్తూ వస్తోంది. తన భర్తతో పాటు కుటుంబీకులు తనను వేధిస్తున్నారంటూ నవీన్ సోదరుడు వెంకట్ భార్య మహితాశ్రీ మీనాక్షీ నటరాజన్‌కు రాసిన లేఖ సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది. రౌడీషీటర్ బ్యాక్‌డ్రాప్ ఉన్న నవీన్ లాంటివారికి రాజకీయాల్లో స్థానం కల్పించడంతో ప్రజలకు ముప్పు వాటిల్లుతుందని ఆమె ఆరోపిస్తున్నారు. ఇక జూబ్లీహిల్స్‌లో వేలాది దొంగ ఓట్లు చేర్చారని నవీన్ యాదవ్‌పై ఆరోపణలు వస్తున్నాయి. అందులో భాగంగా ఆయన ఓటర్ కార్డులు పంచారని ఇప్పటికే నవీన్‌పై క్రిమినల్ కేసు నమోదైంది. ఇక్కడ గెలవడం ద్వారా రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ఆధరణ తగ్గలేదనే సంకేతాలు ఇచ్చే ప్రయత్నం చేస్తోంది.

**బీసీలకు రిజర్వేషన్ ప్రాధాన్యతాంశం గా కాంగ్రెస్ బీసీఅభ్యర్థితోరంగంలోకి?**

ఇక జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి విషయంలో కాంగ్రెస్ అనేక వడపోతల అనంతరం నవీన్ యాదవ్‌ను ఎంపిక చేసింది. స్థానిక నేత కావడంతో పాటు యువకుడు, సామాజిక సేవరంగాల్లో రాణిస్తుండటం కూడా ఆయనకు కలిసి వచ్చాయి. దీనికి తోడు కాంగ్రెస్ పార్టీ 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అంశాన్ని ఇటీవల ఎత్తుకున్న విషయం తెలిసిందే! ఈ క్రమంలో ఇక్కడ బీసీకి టికెట్ ఇవ్వడం ద్వారా తను ప్రతిపాదన చేసిన బీసీ బిల్లుకు కట్టుబడి ఉన్నామనే సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నం చేసింది. బీఆర్ఎస్, బీజేపీలు కమ్మ, రెడ్డి సామాజిక వర్గాలకు టికెట్లివ్వగా కాంగ్రెస్ మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన నవీన్‌కు టికెట్ ఇచ్చి తమ బీసీ సాధికారతను నిరూపించుకునే ప్రయత్నిస్తోంది. ఇక గత ఎన్నికల్లో హైదరాబాద్‌లో ఒక సీటు కూడా గెలవని కాంగ్రెస్ ఇక్కడ గెలవడం ద్వారా నగరంలోనూ తమకు బలం ఉందని నిరూపించుకోవడంతో పాటు రాష్ట్ర ప్రజలు తమ ప్రభుత్వానికి మద్దతునిస్తున్నారనే సంకేతాలు ఇవ్వడానికి శాయశక్తుల ప్రయత్నిస్తోంది. ఇక్కడ నవీన్ యాదవ్ విజయం సాధిస్తే తమ బీసీ నినాదాన్ని ప్రజలు నమ్మారని కాంగ్రెస్ ప్రచారం చేసుకోవడంతో పాటు బీఆర్ఎస్‌ను తిరస్కరించారనే నిరూపించుకునే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. రెండు పార్టీల ఎత్తుగడల్లో ఎవరు విజయం సాధిస్తారో? మరి కొద్ది కాలం వరకు వేచిచూడాల్సిందేనని? రాజకీయ పరిశీలకుల భావన.



# రైతుల కష్టాన్ని విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బోనస్ ఇవ్వాలి

.రైతుల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుంది

.ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు

మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

ఎల్కతుర్తి నీలగిరి వార్త

ప్రతినిధి అక్టోబర్ 16:



సన్న వడ్లు సాగు చేసిన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన క్వింటాల్‌కు 500 రూపాయల బోనస్ ఇప్పటివరకు అందకపోవడంపై భారతీయ జనతా పార్టీ మండల నాయకులు తీవ్రంగా స్పందించారు ఎల్కతుర్తి మండల కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ బీజేపీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ రైతు రుణమాఫీ కనిపించడం లేదు మహిళా అభయహస్తం ఆగిపోయింది రాజీవ్ యువ వికాసం కరువైపోయింది ఇప్పుడు రైతులకు ఇచ్చిన బోనస్ హామీ కూడా అమలు కాలేదు అని తెలిపారు రైతులు సన్న వడ్లు సాగు చేయడం వల్ల అధిక వ్యయం భరించాల్సి వస్తున్నా ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించడం వల్ల వారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే బోనస్ విడుదల చేయాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ ఆందోళనలు చేపడుతుందని హెచ్చరించారు కనీసం రాబోయే పంటకైనా బోనస్ అమలు జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి మాటలు కాదు రైతులకు న్యాయం కావాలి అని మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ స్పష్టం చేశారు

## మైత్రి క్రికెట్ క్లబ్ మైదానంలో 69వ రాష్ట్రస్థాయి

# క్రీడాపోటీలు ప్రారంభం





క్రీడాపోటీలను జ్యోతి ప్రజ్వలనచేసిప్రారంభించిన కలెక్టర్

ప్రావీణ్యజ్యోతి పట్లోళ్ల హనుమంత రెడ్డి,రవీందర్

గిరిగోస్వామి లఆధ్వర్యంతోఏర్పాట్లు పటాన్ చెర్వు

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రతిష్టాత్మక నిర్వహణ - 60

మందిశిక్షకులు33 జిల్లాల నుంచి400 మంది

క్రీడాకారులుఉ-1500 మందివ్యాయామ

ఉపాధ్యాయులఆధ్వర్యంలోశిక్షణ

(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)

పటాన్చెరువు మైత్రి క్రికెట్ క్లబ్ మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 69వ రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ పోటీలను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. జిల్లా ఎస్పీ పారిదోష్ పంకజ్, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మైత్రి క్రికెట్ అధ్యక్షుడు పట్లోళ్ల హనుమంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గిరి గోస్వామి, రఘు ఎమ్మెల్సీ అంజిరెడ్డి, కార్పొరేటర్ పుష్ప నగేష్ లు పాల్గొన్నారు. 60 మందిశిక్షకులతో పటాన్ చెర్వు శాసనసభ్యులు గూడెంమహిపాల్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని మొట్టమొదటి సారిగా మైత్రి మైదానంలో వాలీబాల్, కబడ్డీ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారని మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు పట్లోళ్ల హనుమంతరెడ్డి, ప్రధాన కార్యదర్శి రవీందర్ గిరి గోస్వామిలు తెలిపారు నేడు 16 వతేదీ నుంచి 18 వ తేదీ వరకు మూడు రోజులపాటు క్రీడా పోటీలు ఉండనున్నాయని అన్నారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి ఆధ్వర్యంలో తమ మైత్రి మైదానంలో నిర్వహించడం చాలా గర్వంగా ఉందని అన్నారు. మైత్రి క్రికెట్ క్లబ్ కు రాష్ట్రస్థాయిలోనే ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని అన్నారు. పార్టీలకు అతీతంగా స్థానిక రాజకీయ నాయకులు ఐక్యమత్యం తో ఏకమై, వచ్చిన క్రీడాకారులకు అతిథులకు భోజన వసతుల సదుపాయాతో పాటు,వసతి సౌకర్య సదుపాయాల నిర్వహణలో అన్ని శాఖల ప్రభుత్వ అధికారుల సమన్వయంతో పర్యవేక్షిస్తున్నారని నిర్వాహకులు తెలియజేశారు స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి క్రీడల్ని ప్రోత్సహించడం ఆహ్వానించ తగ్గ పరిణామమని అన్నారు. మినీ ఇండియాగాపిలవబడే పటాన్ చెర్వు రాష్ట్రస్థాయి వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలతో రాష్ట్రాల, ప్రాంతాల భేదాభిప్రాయాలు లేకుండా కలిసి మెలిసి ఐక్యమత్యంతో పెద్ద ఎత్తున రాష్ట్రస్థాయి క్రీడాల పోటీలను తిలకించగడానికి రావడం భిన్నత్వం లో ఏకత్వం అన్న రీతిలో మైత్రి మైదానం నిండిపోయిందని అన్నారు. క్రీడల ఆటల ముగింపు రోజు 18న వీఐపీలు, వివిఐపీలు రానున్నారని అన్నారు. తమ మైత్రి క్రికెట్ క్లబ్ సభ్యులు వాలంటరీలుగా పనులను భుజాన వేసుకొని వచ్చిన క్రీడాకారులకు, అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటున్నట్లు నిర్వాహకులు పట్లోళ్ల హనుమంత రెడ్డి,రవీందర్ గిరి గోస్వామిలు అన్నారు.

# రేవంత్ తిట్టాడు?సురేఖ కన్నీళ్లు! కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ బెటర్!

డేంజర్‌జోన్‌లో కొండా సురేఖ మంత్రి పదవి?కేబినెట్

మీటింగ్‌కి గైర్హాజరు? -తప్పిస్తారా?తప్పుకునేలా చేస్తారా?

అధిష్ఠానంముందున్నఆప్షన్లుఎమిటి. – సురేఖ వ్యవహారంలో

ఆమెకూతురు సుస్మిత వ్యాఖ్యలతో సంచలనం? – సుస్మిత

ఆరోపణలు చేసిన తర్వాత – సురేఖ భవితవ్యం ఏం

జరగనుంది?– మంత్రి సురేఖ ఓఎస్ డీ సుమంత్

వ్యవహారంతోఒక్కసారిగాసంచలనం – మరోవైపు కొండ

సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్? – విలేకరులఎదుట

కెల్లి మాట్లాడొద్దు మాట్లాడకూడదని హెచ్చరికలుజారీ?

( ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)



తెలంగాణ రాజకీయాలు క్రమక్రమం గా మారిపోతున్నాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ముందు అధికార కాంగ్రెస్ పార్టీలో ఒకరకమైన ప్రకంపనలు మొదలయ్యాయి. దేవాదాయశాఖమంత్రి కొండా సురేఖ ప్రైవేట్ ఓఎస్ డీ సుమంత్ వ్యవహారం వల్ల ఒక్కసారిగా రాజకీయాలు సంచలన విషయాలకు కేంద్ర బిందువుగా మారాయి. ఇవి ఎక్కడ దాకా వెళ్తాయో తెలియదు కానీ.. ఇప్పటికైతే పరిస్థితి బాగోలేదు. చివరికి పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కలగజేసుకున్నప్పటికీ కూడా పరిస్థితులు మారడం లేదు. సురేఖ వ్యవహారంలో ఆమెకూతురు సుస్మిత వ్యాఖ్యలతో సంచలనం? కొండా సురేఖ వ్యవహారంలో ఆమె కూతురు కొండా సుస్మిత మాట్లాడిన మాటలు తెలంగాణ రాజకీయాలలో సంచలనంగా మారాయి. కొండా సురేఖ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేకమార్లు దూషించారని సుస్మిత ఆరోపించింది. రేవంత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఇంకా అనేకమంది రెడ్లు కలిసి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని. సుస్మిత ఆరోపణలు చేసిన తర్వాత అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని వారు తమ తల్లి రాజకీయ జీవితాన్ని తీవ్రంగా ప్రభావితం చేసేందుకు కుట్ర పన్నారని సుస్మిత ఆరోపించింది. ఇటీవల కాలంలో రేవంత్ రెడ్డి అనేక పర్యాయాలు సురేఖను దూషించారని తట్టుకోలేక ఆమె ఇంటికి వచ్చి కన్నీళ్లు పెట్టుకుందని సుస్మిత గుర్తు చేసింది. రేవంత్ తిట్టాడు?సురేఖ కన్నీళ్లు! కాంగ్రెస్ కంటే బీఆర్ఎస్ బెటర్! మంత్రి సురేఖ ఓఎస్ డీ సుమంత్ వ్యవహారంతోఒక్కసారిగాసంచలనం దేవాదాయశాఖ మంత్రి కొండాసురేఖ ప్రైవేట్ ఓఎస్ డీ సుమంత్ వ్యవహారం వల్ల ఒక్కసారిగా రాజకీయాలు సంచలన విషయాలకు కేంద్ర బిందువుగా మారాయి. ఇవి ఎక్కడ దాకా వెళ్తాయో తెలియదు కానీ.. ఇప్పటికైతే పరిస్థితి బాగోలేదు. చివరికి పార్టీ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కలగజేసుకున్నప్పటికీ కూడా పరిస్థితులు మారడం లేదు. విలేకరుల ఎదుట కెల్లి మాట్లాడొద్దు మాట్లాడకూడదనిహెచ్చరికలు జారీ!సుప్రీంకోర్టు తీర్పు తర్వాత వ్యవహరించాల్సిన తీరుపై తెలంగాణ ప్రభుత్వం సమావేశమైంది. మంత్రివర్గ భేటీ నిర్వహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మనసులో ఉన్న మాటలను వారితో చెబుతున్నారు. ప్రస్తుతం సచివాలయంలో ఈ భేటీ కొనసాగుతోంది. అయితే ఈ భేటీకి కొండా సురేఖ గైర్హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి విక్రమార్కను కలిశారు. ఆ తర్వాత ఆమె అక్కడి నుంచి వెళ్ళిపోయారుసుస్మిత ఆరోపణలు చేసిన తర్వాత తెలంగాణ ప్రభుత్వం కొండా సురేఖ విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. కొండా సురేఖ ఇంటి ఎదురుగా పోలీసు పోస్టును తొలగించింది. భద్రతను కూడా తగ్గించింది. అంతకంటే ముందు సురేఖ పర్యవేక్షిస్తున్న దేవాదాయ శాఖలో కూడా మార్పులు తీసుకొచ్చింది. మేడారం పనులను పర్యవేక్షించే బాధ్యత ఆర్ అండ్ బి శాఖకు అప్పగించింది. కేవలం సూపర్ విజన్ బాధ్యతలు మాత్రమే దేవాదాయ శాఖకు అప్పగించింది. దీంతో కొండా సురేఖ తీవ్ర నిరాశలో మునిగిపోయినట్టు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఈ వివాదాన్ని తగ్గించడానికి కొండా మురళి ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. సుస్మిత చేసిన వ్యాఖ్యల సంబంధించిన వీడియోను గులాబీ మీడియా విపరీతంగా సర్క్యులేట్ చేస్తోంది. మరోవైపు కొండ సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్? మరోవైపు కొండ సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్ చేశారు. విలేకరుల ఎదుటకు వెళ్లి మాట్లాడకూడదని హెచ్చరికలు జారీ చేశారు. మరోవైపు కొండ సురేఖకు మీనాక్షి నటరాజన్ ఫోన్ చేశారు. విలేకరుల ఎదుటకు వెళ్లి మాట్లాడకూడదని హెచ్చరికలు జారీ చేశారు

# బీసీ రిజర్వేషన్ అమలు కొరకు 18 న జరిగే బంద్ ను జయప్రదం చెయ్యండి

## బీసీ సంఘాల నాయకుల పిలుపు.

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

ఈ నెల 18న బీసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఇచ్చిన 18 జరిగే రాష్ట్రవ్యాప్త బంధు పిలుపు మేరకు నేడు జగద్గిరిగుట్ట కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో సన్నాక కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ గారు అధ్యక్షత వహించగా బీసీ సంఘాల నాయకులు పాల్గొని బీసీ రిజర్వేషన్లు అమలు కొరకు, చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని, పార్లమెంటులో బీసీ బిల్లును ఆమోదింప చేయాలని ఈ నెల 18న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట ప్రాంతంలో కూడా బందును జయప్రదం చేయాలని ప్రజలను, స్థానిక వ్యాపారవేత్తలను కోరడం జరిగింది. అనేక సంవత్సరాలుగా అనేక బీసీ సంఘాలు కొట్లాడుతున్నప్పటికీ నేడు కాంగ్రెస్ రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో నెంబర్ 9 అమలు చేయాలని గవర్నర్ వెంటనే బిల్లును ఆమోదించి రాష్ట్రపతికి పంపించాలని లేనిపక్షంలో ఇక్కడ జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని కావున గవర్నర్ వెంటనే రాష్ట్రపతికి పంపించి ఆర్టికల్ 9 లో చేర్చి బీసీ బిల్లును ఆమోదింప చేసుకోవడానికి ఇప్పటికైనా బీసీలందరూ రాజకీయాలకతీతంగా ఒక్కటై 18న జరిగేటువంటి రాష్ట్రవ్యాప్త బంధనం జయప్రదం చేస్తే ఖచ్చితంగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు దిగిరాక




తప్పదని కావున ఈ బంద్ ను జయప్రదం చేయడానికి ప్రతి ఒక్కరు బీసీల ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఉమా మహేష్, జిల్లా నాయకులు స్వామి, శ్రీనివాస్, బీసీ నాయకులు సాయికుమార్ పంతుల, నందగిరి సతీష్, పద్మశాలి సంఘం నాయకులు పల్లె దత్తాత్రేయ, మాయకోటి ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, రాష్ట్ర నాయకురాలు రజిత పటేల్, సదానంద్, జానకిరామ్, వేణుగోపాల్, యాదవ సంఘం అధ్యక్షుడు గండి రాజు యాదవ్, శ్రీనివాస్ చారి, కృష్ణ,రజక సంఘం నాయకుడు నరసింహులు,దళిత సంఘం నాయకులు కొమ్ము వెంకటేష్,దొరవి బాబు,ఏఐటీయూసీ నాయకులు హరినాథ్ రావు, సుంకి రెడ్డి, జంబు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు లకు కార్పొరేట్ వైద్యం అందించాలి

**టీయూడబ్ల్యూజే(ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్**

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**

వర్కింగ్ జర్నలిస్టు లకు ఆరోగ్య భద్రత కోసం కార్పొరేట్ వైద్యం అందించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూనియన్ సర్వ సభ్య సమావేశం, నూతన కమిటీ ఎన్నికలు గురువారం సూరారం లోని వీఐపీ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలరాజు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టులు ఐక్య మత్యంతో ఉండి సమస్యలను పరిష్కరించు కుందామన్నారు. జర్నలిస్టుల పక్షపతిగా పని చేస్తున్న సంఘం మనదేనాని తెలిపారు. ఈ సంఘం సభ్యులు గా ఉనందుకు గర్వపడాలని తెలిపారు. జర్నలిస్టుల కు తను ఎప్పుడు అండగా ఉంటా అన్నారు. కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు శేఖర్, వెంకట్, సిరిగిరి శ్రీనివాస్, నాగేంద్ర చారి, సీనియర్ జర్నలిస్టులు రామారావు, అనిల్, గౌస్, లాలయ్య, నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**నూతన కమిటీ ఎన్నిక :**

అధ్యక్షులుగా గోలిపల్లి దయాకర్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షులు సాయిబాబా, ఉపాధ్యక్షులు సీతారామ రావు, కలికి మూర్తి, శ్రీధర్, సురేష్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డె బోయిన మల్లేష్ యాదవ్, కార్య నిర్వాహక కార్యదర్శులుగా బేరోజు రణ దేవ్, శేషారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, ప్రవీణ్, ఎల్లం పల్లి నర్సింహులు, అన్వర్, కోశాధికారిగా శివ శర్మ, సలహాదారులు గా శేఖర్ గుంటూరు, గౌస్ మొయినుద్దీన్, నాగేంద్ర చారీ., కె. వెంకట్, లాలయ్య, సిరిగిరి శ్రీనివాస్, కుంట అనిల్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్, సంతోష్,. ఎండి లియాకత్ అలీ, గ్రంధాలు, నవీన్ రాజు, సంతోష్, లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



## ఈనెల 18 న జీడిమెట్ల పోలీస్ స్టేషన్ లో మెగా రక్తదాన శిభిరాన్ని జయప్రదం చేయండి...

**జీడిమెట్ల సి ఐ గడ్డం మల్లేష్**

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:**




అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకొరకు, మరియు రోడ్డు ప్రమాదాలలో గాయపడి నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతన్న వారికి సహాయపడడానికి ఈ రక్తదానశిభిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జీడి మెట్ల సి ఐ గడ్డం మల్లేష్ అన్నారు. ఈసందర్భం గా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. తలసేమియా వ్యాధితో చాలా మంది చిన్నారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. దాదాపు 300 యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యం గా ఈ రక్త దాన శిభిరాన్ని నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. జీడిమెట్ల పరిసర ప్రాంతాలలోని వారు ఆన్ లైన్ లింకు ద్వారా రక్త దానం లో పాల్గొనేవారు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. వారిద్వారా రక్తాన్ని సేకరిస్తామన్నారు.పోలీసు ఉన్నంతధికారుల సూచనలమేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నమాన్నారు. ఈ కార్యక్రమం లో అందరు పాల్గొని ఈ రక్తదాన శిభిరాన్ని జయప్రదం చేసి తలసేమియా బాధితులకు, రోడ్డు ప్రమాదంలలో గాయపడి నిమ్స్ లో చికిత్స పొందుతన్న బాధితులకు సహాయ పడాలన్నారు.ఒక వ్యక్తి రక్తదానం చేయడం వల్ల ముగ్గురికి ప్రాణాలు కాపాడిన వారు అవుతారని ఆయన అన్నారు.మొదటి సారి రక్త దానం చేసిన వారికి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

## బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీ ఏర్పాటు.

**జాతీయ అధ్యక్షుడిగా దుండ్ర కుమారస్వామి ఎన్నిక**

**బంద్‌ను విజయవంతం చేయాలి విశ్వబ్రాహ్మణవిశ్వకర్మమాతృసంఘం**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్ల సాధన కోసం బీసీయువత, మేధావులు, న్యాయవాదులు, డాక్టర్లు, కులసంఘాలు, బీసీ సంఘాలు, ఉద్యోగులు, కార్మికులు, శ్రామికులు, కులవృత్తిదారులు, ఎంబీసీలు, సంచార, అర్థసంచార కులాలన్నీ కలిసి అఖిలపక్ష బీసీ రిజర్వేషన్ల సాధన సమన్వయ జేఏసీగా ఏర్పాటయ్యాయి.జేఏసీ జాతీయ అధ్యక్షుడిగా దుండ్ర కుమారస్వామి ఎన్నికయ్యారు.18న నిర్వహించ తలపెట్టిన బీసీ బంద్‌కు జేఏసీ మద్దతు తెలిపింది.బీసీల రిజర్వేషన్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న వైఖరిని తప్పుబట్టారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం ఆపే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ జేఏసీ పూర్తి కార్యవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని చెప్పా రు. కేంద్రం రాజ్యాంగ సవరణ చేసి బీసీలకు న్యాయపరమైన రిజర్వేషన్లను కల్పించాలని డిమాండ్ చేశారు. లేదంటే దేశవ్యాప్తంగా బీసీ సమాజం ఉద్యమానికి సిద్ధమవుతుందని హెచ్చరించారు.బంద్‌ను విజయవంతం చేయాలి విశ్వబ్రాహ్మణవిశ్వకర్మమాతృసంఘం తెలంగాణ రాష్ట్ర బీసీ జేఏసీ పిలుపు మేరకు 18న నిర్వహించ తలపెట్టిన బంద్‌లో విశ్వకర్మలు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపినిచ్చింది ఈ మేరకు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మదన్మోహన్, చొల్లేటి కృష్ణమాచార్యులు ఒక ప్రకటన విడుదల చేశారు. బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతును ప్రకటించారు. భవిష్యత్ తరాల మేలు కోసం బంద్‌లో పాల్గొనాలని కోరారు.



## 1stసౌత్ ఇండియా కరాటే చాంపియన్ షిఫ్ లో ఎస్ ఆర్ డి జి మిర్యాలగూడ విద్యార్థులు ప్రభంజనం

**విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించడం హర్షనియం:**

**జోనల్ ఇంచార్జ్ స్నేహలత,ఎస్ ఆర్ డి జి మిర్యాలగూడ ప్రిన్సిపాల్ జానీ**

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 16**

హైద్రాబాద్, శంకర్పల్లిలో జరిగిన1సౌత్ ఇండియా కరాటే చాంపియన్ షిప్ పోటీలలో షేక్ హాజ్రా కరాటే విభాగం కటాలో మొదటి బహుమతి కుమిటి (ఫైటింగ్) లో గోల్డ్ మెడల్, షేక్ హజీబాబా వ్రతరగతి రెండు విభాగాలలో గోల్డ్ మెడల్ సాధించడం హర్షనీయం, మెడల్ సాధించిన విధ్యార్థులను, బి ఎం ఎస్ మార్షల్ ఆర్ట్స్ మాస్టర్ మధును ఎస్సార్ డిజి పాఠశాల జోనల్ ఇంచార్జ్ స్నేహలత,, ప్రిన్సిపాల్ జానీ, ఉపాధ్యాయులు అభినంధించడం జరిగింది.




## లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో మీల్స్ అండ్ వీల్స్

**లయన్స్ క్లబ్ సెక్రటరీ మల్లయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమం**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ లయన్స్ క్లబ్ సెక్రటరీ ఎల్ మల్లయ్య జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 250 మందికి మీల్స్ అండ్ వీల్స్ మరియు కొత్త బస్టాండ్ వద్ద వందమందికి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో 250 మందికి మీల్స్ అండ్ వీల్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి లకుమారపు మల్లయ్య మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేటటువంటి అవకాశం తనకు దక్కిందని తన పుట్టినరోజును పేదల మధ్యన ఇంత ఘనంగా జరుపుకునేటువంటి గొప్ప అవకాశం తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి ,సెక్రెటరీ లకుమారపు మల్లయ్య, జెడ్ సి వనం శ్రీను , డాక్టర్ పి జె శాంసన్, తిప్పర్తి రుక్మారెడ్డి, రాము చౌహన్ ,నారాయణ సింగ్, చిలుకూరి కాశీనాథ్ ఎన్. సత్యనారాయణ ,జల్లా భాస్కర్, భీష్మాచారి ,లక్ష్మయ్య , కూరెళ్ళ కృష్ణమాచారి ,వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.



## ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించండి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 18 వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా వికారాబాద్ తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల పాటశాల కొత్త గడి (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాలు, ఆదాయం సర్టిఫికెట్ లకు సంబంధించి నకలు ప్రతులు జత పరచాలని సూచించారు.

## ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక దందా

**బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వంగూరి రమేష్**

**మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 17**



సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక దందా చేస్తున్నారని గురువారం బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వంగూరి రమేష్ ఒక ప్రకటనలో అన్నారు మద్దిరాల మండలంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదా రులు ఆన్లైన్లో ఇసుక బుకింగ్ చేద్దామంటే మద్దిరాల మండలంలోని గ్రామాల పేర్లు ఆన్లైన్లో కనిపించటం లేదు అందువలన లబ్ధిదారులు జి కొత్తపల్లి నుండి ఇసుక తెప్పించుకుంటే ఒక ట్రాక్టర్ కు 6000 రూపాయలు వసూలు చేస్తున్నారు అధిక రేటుతో ఇసుక దందా చేస్తున్నా స్థానిక ఎమ్మార్వో స్థానిక పోలీసులు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు ఇప్పటికైనా ఇసుక దోపిడీని ఆపకపోతే స్థానిక ప్రజలు ఇండ్లను సకాలంలో కట్టుకోలేని పరిస్థితి ఉన్నందున ఇసుక బుకింగ్ చేసుకోవడానికి ఆన్లైన్ లో మద్దిరాల మండలం లోని అన్ని గ్రామాలను ఆన్లైన్లో చేర్చాలని ప్రజలు కోరుతున్నార 3 నెలల ముందు బుకింగ్ చేసుకున్నా ఇసుక రావడం లేదు కానీ మద్దిరాల మండలంలో ఇసుక దందా జోరుగా సాగుతుంది స్థానిక పోలీసులు అక్రమ ఇసుక నడిపే ట్రాక్టర్ల పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకుని ప్రజలను కాపాడాలని ప్రెస్ ద్వారా కలెక్టర్ కు తెలియజేస్తున్నాను.

## గ్రామ కమిటీలు నియామకం

**చెల్లుబోయిన వేణు**

**చాగల్లు/ కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

వైయస్సార్సీపి సంస్థగత పటిష్టతతో ప్రజాపక్ష పోరాటాలతో ప్రజల్లో మమేకం అయిందని, త్వరలో తూర్పుగోదావరి జిల్లాలోని అన్ని గ్రామ కమిటీల నియామకం పూర్తికానిందని వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, కొవ్వూరు నియోజకవర్గం ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు అన్నారు.ఎస్ఆర్సిపి ముఖ్య నేతలుకొవ్వూరు నియోజకవర్గంలోని చాగల్లులో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, సినీ దర్శకులు వివి వినాయక సోదరుడు సురేంద్ర స్వగృహంలో గురువారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, స్థానిక మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు పలువురు ముఖ్య వైఎస్ఆర్సిపి నేతలు బేటీ అయ్యారు.



# చలో హైదరాబాద్ సేర్ప్ ఆఫీస్ ముట్టడి

**మద్దిరాల నీలగిరి వార్త అక్టోబర్ 17**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలం నుండి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఐకెపి వివో ఎ ల జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం చలో హైదరాబాద్ సేర్ప్ ఆఫీసు ముట్టడి చేయుటకు తరలి వెళుతున్న వివోఏలు వివో ఏ ల డిమాండ్లు ( 1) కనీస వేతనం 20000 రూపాయలు (2) 58 జీవోను రద్దు పరచాలి ( 3) సేర్పు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి (4) ఇన్సూరెన్స్ ప్రమాద బీమా10 లక్షల రూపాయల సౌకర్యం కల్పించాలి(5) వివోఎ లందరికీ ట్యాబ్ ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి ( 6) గ్రామాల్లో గ్రేడింగ్ విధానాన్ని రద్దు పరచాలి ( 7) ప్రతినెల వివోఏల వ్యక్తిగత ఖాతాల్లో వేతనాలు జమ చేయాలి ఉదయం 9 గంటల నుండి రాత్రి 10గంటల వరకు వెట్టి చాకిరి విధానాన్ని తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల విఓఏల అధ్యక్షురాలు పంతం పుష్పలత ఉపాధ్యక్షురాలు తాళ్లపల్లి భాగ్యలక్ష్మి కార్యదర్శి మారిశెట్టి కళ్యాణి సుమన్ పాల్వాయి బాలయ్య వెలుగు అంజయ్య రాధిక బూర్గుల రామతార చిత్తనోజ్ కళ్యాణి అందం యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేసి రానున్న రోజులలో పార్టీని మరింత బలోపేతం

## - ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్



**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేసి నప్పుడే రానున్న రోజులలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని అందుకు కార్యకర్తలు అందరు కృషి చేయాల్సిందిగాఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ పిలుపునిచ్చారు.ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా అధ్యక్షుల ఎంపిక కోసం నిర్వహిస్తున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ సమావేశం బహదూర్ పల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి మరియు నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఏఐసీసీ అబ్జర్వర్ డా. అంజలి నింబాల్కర్ మరియు టీపీసీసీ అబ్జర్వర్ సింగాపురం ఇందిరా లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున



పాల్గొన్నారు.నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖరిగే మరియు కాంగ్రెస్ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు మరియు కార్యకర్తల మనోభావాల మేరకు జిల్లా అధ్యక్షుల ఎంపిక చెయ్యడం కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం అని తెలిపారు.అదే విధంగా కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేసి రానున్న రోజులలో పార్టీని మరింత బలోపేతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి , మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, కందడి శివా రెడ్డి,అవిజే జేమ్స్, దమ్మని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఆర్ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలి

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిపించుకోవాలని ,ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగహన అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశము హాలు నందు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్) సి పి ఆర్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని,ప్రజల జీవితంలో అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణా పాయ స్థితి నుండి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 120 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇవ్వడం (120:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు.కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు జిల్లాలో ఈనెల 13 నుంచి 17 వరకు వారం రోజులపాటు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ విధానంపై గ్రామాలలో మరియు పట్టణాలలో అందరిలోనూ సి పి ఆర్ పై అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చేతులతో సీపీఆర్ విధానాన్ని చేసి చూపించారు.దీని ప్రాధాన్యతను అధికారులకు వివరించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ నిఖిల్ ,డాక్టర్ నిరోషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి ప్రయోగపూర్వకంగా సిపిఆర్ ఎలా చేయాలో క్షుణ్ణంగా వివరించారు.అవగాహన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్, వైద్యాధికారులు సిపిఆర్ ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆర్ డి ఓ మంగీ లాల్ , జిల్లా వైద్య అధికారి డాక్టర్ పవిత్ర , డిప్యూటీ డిఎంహెచ్ఓ రవీందర్ యాదవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న బీజేపీ నాయకులు

### - కలెక్టర్ కు పిర్యాదు చేసిన యు రమేష్ కుమార్

**తాండూర్, అక్టోబర్ 16 నీలగిరి వార్త:**

అనుమతులు లేకుండా అక్రమ చేపడుతున్న మట్టి తవ్వకాలను బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. గురువారం అంతారం గ్రామ సమీపంలో ప్రభుత్వ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా పెద్ద ఎత్తున అక్రమ మట్టి తవ్వకాలు కొనసాగుతున్నా విషయం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు రమేష్ కుమార్, తాండూరు పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం యాదవ్ లు తెలుసుకుని అక్కడకు చేరుకున్నారు. తాండూర్ మండలంలోని అంతారం గ్రామ శివారులో నేషనల్ హైవే కాంట్రాక్టర్లు ఎలాంటి ప్రభుత్వా అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూముల్లో అక్రమ తవ్వకాలు కొనసాగిస్తున్నారు. పేదలను బెదిరించి అక్రమ మట్టి తవ్వకాలను రోజుకు వందలాది చొప్పున లారీలలో తరలిస్తున్నారు. భూ నిర్వాసితులు లారీలను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారు. అంతారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 58, 2 లలో నిరుపేదైన దళితులకు ప్రభుత్వం అసైండ్ పట్ట భూములను కేటాయించింది. అసైండ్ భూముల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలను నిలిపి వేయాలని బీజేపీనాయకులు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎలాంటి అనుమతులు లేకుండా సుమారు ఎకరన్నారా వరకు మట్టి తరలించారాని పిర్యాదు చేశారు. వెంటనే అక్రమమట్టి తవ్వకాలు నిలిపివేయకపోతే ఆందోళన చేపట్టాల్సి వస్తోందని హెచ్చరించారు.



## అక్టోబర్ 18న బీసీ జేఏసీ బంద్ కి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు

### -ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ

**తాండూరు, అక్టోబర్ 16నిలిగిరి వార్త :**

అక్టోబర్ 18న బీసీ జేఏసీ తెలంగాణ బంద్ కి ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ తెలిపారు. గురువారం తాండూర్ లో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ మాట్లాడుతూ స్థానిక సంస్థలలో బీసీ లకు 42శాతం రిజర్వేషన్ల సాధనకై బీసీ జేఏసీ ఈనెల 18న నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర బంద్ కి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణమాదిగ మద్దతు ప్రకటించిన సందర్భంగా మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. బీసీల న్యాయమైన డిమాండ్ నీ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వంలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ లో అత్యధిక జనాభా బీసీ లదే వారి న్యాయమైన హక్కు ఈ రిజర్వేషన్లు దాన్ని ప్రభుత్వలు నిర్లక్ష్యం చేయడం సరి కాదు అన్నారు.18న నిర్వహించనున్న బంద్ కి వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో బీసీలతో పాటు ఎమ్మార్పీఎస్ నాయకత్వం కూడా బంద్ లో పాల్గొని బంద్ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎం ఎస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామిదాస్ మాదిగ, జిల్లా ఉప అధ్యక్షుడు బి,కృష్ణ మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ మాదిగ, తాండూర్ మండల ఉప అధ్యక్షుడు పరుశురాం మాదిగ ,ఎమ్మార్పీఎస్ తాండూర్ పట్టణ ఉప అధ్యక్షుడు రవి కుమార్ మాదిగ, యాలాల్ మండల అధ్యక్షుడు సూర్య ప్రకాష్ మాదిగ, పెద్దేముల్ మండల అధ్యక్షుడు ఉమ శంకర్ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు చెందు,ఎమ్మార్పీఎస్ నాయకులు శివ కుమార్, ఎమ్మార్పీఎస్ బషీరాబాద్ నాయకులు నర్సింలు మాదిగ, తాండూర్ మండల ఎం ఎస్ ఎఫ్ నాయకులు శేఖర్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.



## కార్యకర్తల అభిప్రాయ సేకరణతోనే డిసిసి అధ్యక్షుని ఎన్నిక

### - కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బలోపేతం చేయాలి

### - ?ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్.

**తాండూరు, అక్టోబర్ 16 నీలగిరివార్త :**

కార్యకర్తల అభిప్రాయ సేకరణతోనే డిసిసి అధ్యక్షుని ఎన్నిక జరుగుతుందని – ?ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బలోపేతం చేయాలి సూచించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి , తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలోని వెంకొబ ఫంక్షన్ హాల్ లో యాలాల్, బషీరాబాద్ , తాండూరు, పెద్దేముల్ మండలాల నాయకులతో శ్రీ కాన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ జిల్లా స్థాయి సంఘటన్ సృజన్ అభియాన్ సమావేశం నిర్వహించారు.డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులను స్వీకరించారు.తాండూర్ నియోజకవర్గం నుండి ధారాసింగ్, ఉత్తమ్ చంద్, శంకరప్ప డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం బూత్ స్థాయి కార్యకర్తలతో ఏఐసీసీ ఇన్‌చార్జ్ సూరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ పార్టీ బలపర్చడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏఐసీసీ తరపున ఇన్‌చార్జ్‌గా సూరజ్ సింగ్ ఠాగూర్ , టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ వేణు గౌడ్, నీలిమ ,బెల్లయ్య నాయక్ , ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్ , ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత , ఆయ మండలాల నాయకులు పాల్గొన్నారు.



## బీసీ లకు 42% రిజర్వేషన్లకు చట్టం చేయాలి

### సిపిఎం కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్

### సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 17న చలో రాజభవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

సిపిఎం కుత్బుల్లాపూర్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం పసుల అంజయ్య అధ్యక్షతన షాపూర్ నగర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణలో42% బిసి రిజర్వేషన్లకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వెంటనే చట్టం చేయాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో అక్టోబర్ 17న ఉదయం 10.00 గంటలకు ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అట్లనే బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన అక్టోబర్ 18న తెలంగాణ బంద్ కు సిపిఎం పార్టీ పూర్తి మద్దతు ఉంటుందని బందులో పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో పాల్గొంటారని అన్నారు.42% రిజర్వేషన్లు సాధించేవరకు బీసీ సంఘాలకు వెన్నుదన్నుగా నిలుస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య రావుల స్వాతి మరియు వెంకయ్య నాగభూషణం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## జీడిమెట్ల ట్రాఫిక్ కానిస్టేబుల్ శివకుమార్ ని అభినందించిన......

### శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

జీడిమెట్ల ట్రాఫిక్ కానిస్టేబుల్ శివకుమార్ నిశ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి అభినందించారు.జీడిమెట్ల ట్రాఫిక్ సిఐ నరసింహారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ కానిస్టేబుల్ శివ చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాలు మరియు నిన్న ప్రాణాలకు తెగించి రెప్పపాటులో జరగబోయే ప్రమాదాన్ని ఆపడం జరిగినదని ఒక్క క్షణం ఆలస్యం చేసి ఉంటే ఒక నిండు ప్రాణం బస్సు కింద నలిగిపోయి ఉండేదన్నారు. బస్సు పక్క నుండి వెళ్తున్నటువంటి టు వీలర్ బైక్ పైన ఉన్నటువంటి వ్యక్తి ఒక్కసారిగా జారి కింద పడిపోవడం జరిగినది ఆ వ్యక్తిని శివ కాపాడటం జరిగినదన్నారు. శివ తో మాట్లాడుతున్నప్పుడు రక్తదానం, మిగిలిపోయిన అన్నంని పేద ప్రజలకు పంచడంలో కూడా తను సేవలందిస్తున్నట్లు తెలుసుకొని పున్నారెడ్డి శివ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎస్ వి జి నాయుడు , మరలింగ , పవన్ , ముఖేష్ పాల్గొన్నారు.



## అన్యాయం జరిగిన కార్మిక డ్రైవర్ కి న్యాయం చేసిన

### బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

మేడ్చల్ నియోజకవర్గం కలకల్ ఇండస్ట్రీ ఏరియాలో "ఎంపిఎల్ స్టీల్" కంపెనీ లో బాచి అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో క్రేన్ డ్రైవర్ గా పనిచేసేవారు, కొన్ని అనివార్య కారణాలవల్ల ఎంపిఎల్ స్టీల్ కంపెనీ లో పనిచేస్తున్న డ్రైవర్ బాచి మానేయడం జరిగింది...బాచి అనే డ్రైవర్ కి ఆగస్టు నెల వేతనం, 24000/- వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపోవడంతో పలుమార్లు కంపెనీ యాజమాన్యం నీ ఎన్నిసార్లు అడిగినా బాచి పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం పట్టించుకోవడం లేదు, అని తెలుసుకొని అడిగి అడిగి విసుగు చెందిన డ్రైవర్ బాచి కి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన "యంపిఎల్ స్టీల్ కంపెనీ" వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రావలసిన ఆగస్టు నెల వేతనం మొత్తం 24000/- వేల రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు డ్రైవర్ బాచి మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, పాల్గొన్నారు.



# కార్మికులకు అండగా సి ఐ టి యు యల్క సోమయ్య గౌడ్.

**నీలగిరి వార్తహుజూర్ నగర్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ సి ఐ టి యు అనుబంధ సంఘం సభ్యుడు దగ్గుపాటి సందీప్ ఆరోగ్య సమస్యల కారణంగా ఇటీవల శస్త్రచికిత్స చేయించుకోవడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిన సి ఐ టి యు సంఘం నాయకులు దగ్గుపాటి సందీప్ ను పరామర్శించి సంఘం ద్వారా ఆయన కుటుంబానికి అండగా 15 రోజులపాటు సరిపడే నిత్యావసర సరుకులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సి ఐ టి యు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం,రక్షణ, ఆపద సమయంలో వారికి తోడుగా నిలవడం సి ఐ టి యు సంఘం ప్రధాన ధ్యేయమని అన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి,వారికి అవసరమైన సహాయం అందించడానికి ఎల్లప్పుడూ సంఘం కృషి చేస్తుందని, భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని సోమయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సి ఐ టి యు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్,హౌస్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు షైక్ నాగుల్ మీరా, కార్యదర్శులు అమరబోయిన నాగేంద్రబాబు,సభ్యులు యమాల శ్రీను, తురక నరేష్,భారతం రాజేష్,కొత్తపల్లి శ్రీను,శీలం సైదులు,దుందిగాల నారాయణ,పెదకాసు సారయ్య తదితరులు పాల్గొన్నారు.



# గూడు లేని నిరుపేద వృద్ధ మహిళకు అండగా నిలిచిన హనుమాన్ శాఖ

## మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నరసింహ చొరవతో డబల్ బెడ్ రూమ్ లో ఆశ్రయం

**దేవరకొండ నీలగిరి వార్త**

నిరుపేద రాలైన వృద్ధ మహిళ మతిస్థిమితం లేని కుమార్తె కుమారుడుతో పడరాని పాట్లు పడుతున్న వృద్ధ మహిళను హనుమాన్ శాఖ స్వయంసేవకులు గురువారం చేరదీశారు. ఆమె మస్థితిగతులను దేవరకొండ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ దృష్టికి హనుమాన్ శాఖ స్వయం సేవకులు తీసుకెళ్లడంతో వెంటనే స్పందించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కొండ భీమనపల్లి గల పరిధిలో గల డబల్ బెడ్ రూమ్ లో వారికి ఆశ్రయం కల్పించారు. తాటి కోల్ గ్రామానికి చెందిన గోవిందు సుభద్రమ్మ వారి కుమారుడు రవి వారి కుమార్తె జ్యోతి దేవరకొండలో నివాసం ఉంటున్నారు వారికి సొంత ఇల్లు లేని కారణంగా నిరాశరాయులై రోడ్డు మీద పడ్డ కారణంగా దేవరకొండ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ హనుమాన్ శాఖ ఆధ్వర్యంలో మరియు ఆలంపల్లి నరసింహ మాజీ మున్సిపల్ చైర్మన్ తోడ్పాటుతో వారికి దేవరకొండ లోని డబుల్ బెడ్ రూమ్ ఇంటిలో ఆశ్రయం కల్పించడం జరిగింది మరియు ఆ ఇంటిలో కరెంటు మరియు నీటి సదుపాయం కల్పించడం జరిగింది. ఇందులో హనుమాన్ శాఖ గౌరోజు బ్రహ్మాచారి, నీలా అశోక్ ,నేతల వెంకటేష్, రామకృష్ణ ,రాస మల్ల నాగయ్య, నీలా సుమన్, దాసపత్రి రాము ,పాటిల్, మారం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అక్టోబర్ నెల 18 న జరిగే బందుకు జిల్లా వ్యాపార విద్య సంస్థలు సహకరించాలి

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చి పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ నెల 18వ తేదీన బీసీ జేఏసీ ఇచ్చిన తెలంగాణ బందుకు జిల్లా వ్యాప్తంగా వాణిజ్య వ్యాపార సంస్థలు విద్యాసంస్థలు హోటల్ లు సహకరించాలని పలు సంఘాల నాయకులు విజ్ఞప్తి చేశారు. బంద్ విజయవంతం చేయాలని కోరుతూ గురువారం స్థానిక మహావీర్ హోటల్ కాన్ఫరెన్స్ హాల్ లో తెలంగాణ జన సమితి నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. రాజకీయ విద్య ఉద్యోగ అవకాశాలలో వెనుకబడిన తరగతుల వారికి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లును పార్లమెంట్లో వెంటనే చట్టం చేయాలని వారు ముక్తకంఠంతో కోరారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ అధ్యక్షత వహించగా తెలంగాణజనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్,. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మందాడి డేవిడ్ కుమార్, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వసంత సత్యనారాయణ పిళ్ళై, మాదిగ ఉద్యోగ సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతలపాటి శ్రీరాములు, తెలంగాణ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అనంతుల మధు, సిపిఐ యం జిల్లా నాయకులు మట్టిపల్లి సైదులు, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకన్న, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య , బి సి సమితి అధ్యక్షుడు చలమల నరసింహ బి సి సంఘం జిల్లా అధ్యక్షులు పొంగోటి రంగ, జనసేవ సమితి అధ్యక్షుడు జనార్ధన్, యాదగిరిరావ్, సామాజిక అధ్యయన వేదిక కన్వీనర్ భద్రయ్యా, నార బోయిన కిరణ్, వెంకట్ యాదవ్, బాశపంగుసునీల్, బచ్చలికూరీ గోపి,వెనురాజ్, నిద్ర సంపత్, బొమ్మగాని వినయగౌడ్, పుల్లారి సింహాద్రి ,భరత్ దండి ప్రవీణ్,రాజు, కుంచం వెంకట్, తదితరులుపాల్గొన్నారు.



# సిడిపిఓ రేఖల మమత ఆధ్వర్యంలో గాంధీనగర్ సెక్టార్ లో పోషణ మాసంకార్యక్రమం






## పిల్లలకు పౌష్టికాహారంతో పాటు శారీరక వ్యాయామం కూడా చాలా ముఖ్యం: సిడిపిఓ రేఖల మమత

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 16**

మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలో "సెప్టెంబర్ -17 నుండి అక్టోబర్-16" వరకు పోషణ మాసం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.. ఈ కార్యక్రమంలో భాగంగా సీడీపీఓ రేఖల మమతఆధ్వర్యంలో , గాంధీ నగర్ సెక్టార్ పరిధిలోని మిర్యాలగూడ గర్ల్స్ హై స్కూల్ లో షెడ్యూల్ లో భాగంగా "పోషణ మాసం" కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీడీపీఓ మమత మాట్లాడుతూ బాలికలకు పౌష్టికాహారం పైన జంక్ ఫుడ్ తీసుకోవడం వలన, కూల్ డ్రింక్స్ తీసుకోవడం వలన కలిగే అనర్ధాలను గురించి వివరించడం జరిగింది. లి పౌష్టిక అనుబంధ ఆహారం పైన, వ్యక్తిగత పరిశుభ్రత, రుతుక్రమ పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా ప్రకృతి సిద్ధంగా దొరికే అటువంటి ఆకుకూరలు కూరగాయలు పండ్లు తీసుకోవడం వలన ఆరోగ్యకరంగా ఉంటామని ప్రతి ఇంట్లో పెరటి తోటను పెంచుకోవాలని సేంద్రీయ ఎరువులతో కూడిన పంటలు పండించుకొని ఆహారం తీసుకోవడం వలన ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని వివరించనైనది ఆహారం తీసుకునే ముందు తీసుకున్న తర్వాత ఎలాంటి పద్ధతులను పాటించాలి అనే విషయంపై అవగాహన కల్పించడం జరిగినది చిరుదాన్యాలను మరియు పౌష్టికాహార వంటలను వారి ముందు ప్రదర్శించి పోషకాహార ప్రాముఖ్యతను గురించి వివరించడం జరిగింది. ప్రస్తుత కాలంలో అధికంగా డయాబెటిస్, షుగర్ తదితర వ్యాధులు పెరుగుతున్న కారణంగా సరియైన పౌష్టికాహారం తీసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా సీజనల్ పండ్లు, ఆకుకూరలు ,చిరుధాన్యలు ఆహారంలో భాగంగా చేసుకోవాలని వివరించడం జరిగింది. అదేవిధంగా పౌష్టికాహారం తో పాటు పిల్లలకు శారీరక వ్యాయామం కూడా చాలా ముఖ్యమని వివరించడం జరిగింది. అనంతరం పౌష్టిక విలువలు కలిగిన ఆహార వంటకాలను ప్రదర్శించి వివరించడం జరిగింది. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ మేడమ్ గారు,విద్యార్థినులు తగు పౌష్టికాహార ప్రాముఖ్యత ను వివరించడం జరిగింది. అనంతరం పిల్లలకు పౌష్టికాహారం పైన వ్యాస రచన పోటీలు నిర్వహించి, ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులను బాలికలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్టర్ సూపర్వైజర్ నజీమా బేగం మహమ్మద్, స్కూల్ జిహెచ్ఎం విజయ్ కుమారి, పాఠశాల టీచర్స్, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు టీకాలు తప్పనిసరి: పశు వైద్యులు డా. నాగయ్య

**నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:**



కొండమల్లేపల్లి మండల ధోనియాల గ్రామపంచాయతీలో జాతీయ పశు వ్యాధుల నివారణ కార్యక్రమం, గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు మండల పశువైద్యులు గంధం నాగయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు టీకాలు వేయకపోవడం వలన పశువులు అనారోగ్యానికి గురవుతాయని గేదెలలో పాల దిగుమతి తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం 15 అక్టోబర్ 2025 నుండి 14 నవంబర్ 2025 వరకు జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ పాత్లావత్ నిర్మల, గోపాల మిత్రులు భూతరాజు సైదులు, వెంకటయ్య, ధోనియాల పంచాయితీ సెక్రెటరీ రైతులు రావుల కోటేష్, రైతులు గుండాల కొండల్, బాతుక రామకృష్ణ, కల్లు వెంకటరెడ్డి, దాసరి సత్య నారి, గుండాల శీను, అందుగుల రామాంజనేయులు, ఇడమోని సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# బంద్ కు సిపిఐ మద్దతు...

**నీలగిరి వార్త/**

బీసీ రిజర్వేషన్ల సాధన కోసం వివిధ బీసీ సంఘాలతో ఏర్పడిన బీసీ జేఏసీ బంద్ ఫర్ జస్టిస్ పేరుతో ఈ నెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్ కు సిపిఐ పట్టణ కమిటీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ బంద్ లో ప్రత్యక్షంగా పాల్గొంటామని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ధర్మ బిక్ష%శీ% భవనంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధన తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలన్నారు. బిసి బిల్లులను ఆమోదించి రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పైన ఉందన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరిమితిలోగా ఆమోదం లభించకపోతే నోటిఫై చేయవచ్చునని తమిళనాడు కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రతినిత్యం వహిస్తున్న బిజెపి ఎంపీలు, మంత్రులు కేంద్రపై ఒత్తిడి తేవటాని ఎలాంటి ప్రయత్నం చేయలేదని ఆయన అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో ఉండటం వల్లనే రిజర్వేషన్ అమలు కాని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు కావాలంటే రాష్ట్రంలో కేంద్రంలో బిజెపిని భూస్థాపితం చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ నాయకులు ఎడెల్లి శ్రీకాంత్, దశ గాని హేమలత, ఐతరాజు లింగయ్య, పల్స రాజు, తదితరులు పాల్గొన్నారు.




# గ్రామస్తుల నిర్వాకంతో లోపించిన పారిశుధ్యం..

## క్షేత్రస్థాయిలో పరిశీలించిన అధికారులు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 16**

గ్రామస్తుల నిర్వాకంతో మండలంలోని బుగ్గబాయిగూడెంలో పారిశుద్ధ లోపించింది. డ్రైనేజీ కాలువలు సక్రమంగా లేకపోవడంతో గ్రామంలోని వీధుల్లో మురుగునీరు నిలిచిపోయింది. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు ఎండిఓ జితేందర్ రెడ్డి, ఎమ్మార్వో హేమలత గురువారం గ్రామంలో పర్యటించారు. పారిశుద్ధం లోపించడానికి గల కారణాలను గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులు తమ ఇంటి ముందు డ్రైనేజీలను బ్లాక్ చేయడం వల్ల మురికినీరు రోడ్డుపై చేరిందని తెలిపారు. గతంలో ఉన్న మురుగు కాలువలను పూడ్చి వేయడం వల్ల గ్రామంలో పరిశుద్ధ లభించిందని అధికారులు తెలిపారు. డ్రైనేజీ కాలువలను పునరుద్ధరించి మురుగునీరు వెళ్లేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ లలిత, సెక్రటరీ సబిత ,ఆర్ఐ స్పందన, మాజీ సర్పంచ్ నాగలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# డిపిఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి

## విద్యార్థిని చితకబాదిన డిపిఆర్ పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

విద్యార్థిని చితకబాదిన దేవరకొండ డిపిఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేయాలి అని బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలోని పాఠశాలలో విద్యార్థిని చితకబాదిన సందర్భంగా డిపిఆర్ పాఠశాల ఎదుట బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని చితకబాదిన డిపిఆర్ పాఠశాల యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనకు వ్యతిరేకంగా విద్యార్థిని చితకబాధం చాలా బాధాకారం అని ఆయన అన్నారు. తక్షణమే డి పి ఆర్ పాఠశాల గుర్తింపు రద్దుచేసి, క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు లేనిచో బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తాం అని ఆయన తెలిపారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పాత్లవత్ లక్ష్మణ్, పొట్ట మధు, జమీర్,జగన్,రాఖీ,వెంకటేష్, పరమేశ్ తదితరులు పాల్గొన్నారు.




# బాల్య వివాహాలను అరికట్టాలి : ప్రాజెక్టు సూపర్వైజర్ పరిమి రజిని

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 16**

దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల వేములపల్లి మండలంలో గల ఆమనగల్లు 2 అంగన్వాడి స్కూల్ నందు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని హాజరైనారు కార్యక్రమాన్ని ఉద్దేశించి బాలికలకు పోషకాహారము మిల్లెట్స్ చిరుధాన్యాలు, పప్పులు, పాలు, పండ్లు , మునగాకు, గోంగూర ,బచ్చలకూర, తోటకూర, క్యారెట్లు బీట్రూట్లు, పల్లీలు, బెల్లం, నువ్వులు, ఖర్జూర, గుడ్లు, మాంసాహారం ,చేపలు తీసుకోవాలని పోషకాల స్టాల్ ఏర్పాటు చేసి చెప్పడం జరిగింది. మరియు పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత, విద్య వల్ల కలిగే లాభాలు, బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, చక్కెర, నూనెలు, ఉప్పు ఎక్కువ తీసుకోకూడదని పిల్లలకు తెలియజేసినారు . తదుపరి శ్రీమంతము కార్యక్రమం నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పరిమి రజిని , జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెడ్మాస్టర్ సోమేశ్వరరావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం ఝాన్సీ, హై స్కూల్ టీచర్లు జయమ్మ, పద్మావతి, అంగన్వాడీ టీచర్స్ అనిత, కాంతమ్మ ,శారద ,ఆశ వర్కర్ అన్నపూర్ణ, ఆయా సంధ్య, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు.



# ముదిగొండ మండలంలో ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల జాప్యం.?

## మంత్రి పొంగులేటి జోక్యం లబ్ధిదారుల్లో నూతన ఆశ.

**ముదిగొండ అక్టోబర్ 16, నీలగిరి వార్త ప్రత్యేక కథనం.**

ముదిగొండ మండలంలో ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం బిల్లుల చెల్లింపులో జరుగుతున్న అన్యాయంపై నిరుపేద లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిల్లు రాక నాన అవస్థలు పడుతున్న బాణాపురం గ్రామానికి చెందిన వికలాంగుడైన లబ్ధిదారుడు తోట దాసు తన సమస్యను ఏకంగా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో, ఈ పథకం లోపాలపై మళ్లీ చర్చ మొదలైంది."సన్నసైడ్ స్థాయికి చేరినా బిల్లు జాడలేదు."తోట దాసు తన ఇంటి నిర్మాణం సన్నసైడ్ స్థాయికి (కప్పు వేయడానికి సిద్ధమైన దశ) చేరుకున్నప్పటికీ, ఇప్పటి వరకు ఒక్క బిల్లు కూడా మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "నా కంటే ఆలస్యంగా ఇళ్లు మొదలుపెట్టిన వారికి బిల్లులు వచ్చాయి. కానీ నాకు మాత్రం రావడం లేదు," అని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు."అప్పు చేసి నిర్మాణం%౨% భారంగా జీవన పోరాటం."వికలాంగుడైన తోట దాసు తన ఇద్దరు కుమారులు, భార్య పోషణ భారం మోస్తూ అప్పు తెచ్చి ఇల్లు నిర్మాణం చేపట్టారు. ప్రభుత్వం నుంచి బిల్లులు సకాలంలో వస్తాయనే నమ్మకంతో ముందడుగు వేసినా, బిల్లులు రాకపోవడంతో అప్పుల భారం పెరిగి కుటుంబ పోషణ కష్టసాధ్యమైందని ఆయన వేదన వ్యక్తం చేశారు."మంత్రి పొంగులేటి తక్షణ స్పందన."తోట దాసు ఫోన్ ద్వారా సమస్యను వివరించగానే, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించారు. "శనివారం రోజున నేను ఖమ్మం వస్తున్నాను. నువ్వు అక్కడికి రా. నేను అధికారులతో మాట్లాడి నీ సమస్యను పరిష్కరిస్తాను," అని మంత్రి హామీ ఇచ్చారు. ఆయన స్పందనతో లబ్ధిదారుల్లో కొంత ఊరట నెలకొంది."ముదిగొండ మండలంలో మరికొంతమంది ఇలాంటి ఇబ్బందుల్లోనే."ముదిగొండ మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి



కొనసాగుతోంది. గ్రామాల్లో అనేక మంది లబ్ధిదారులు ఇళ్లు పూర్తి చేసినా బిల్లులు మంజూరు కాక ఇబ్బందులు పడుతున్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ, "ఇళ్ల నిర్మాణానికి అప్పు తెచ్చి కట్టుకున్నాం. కానీ బిల్లులు రాక ఆర్థికంగా కూలిపోయాం. ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి బిల్లులు విడుదల చేయాలి," అని విజ్ఞప్తి చేశారు."లబ్ధిదారుల్లో నూతన ఆశ."మంత్రి పొంగులేటి జోక్యంతో తోట దాసు సమస్య పరిష్కారం దిశగా కదలడంతో ముదిగొండ మండలంలోని ఇతర లబ్ధిదారుల్లోనూ నూతన ఆశ నెలకొంది. లబ్ధిదారులు మాట్లాడుతూ, "పథకం పారదర్శకంగా అమలై బిల్లులు సకాలంలో చెల్లిస్తేనే ఇందిరమ్మ పథకం అసలు లక్ష్యం నెరవేరుతుంది," అని పేర్కొన్నారు.

# రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్ విద్యార్థులకు వ్యాస రచన పోటీలకు ఆహ్వానం

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్లకు ఫోటోగ్రఫీ షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి, విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు సంబంందించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాలను స్మరిస్తూ ఈ నెల 21నుండి పలు కార్యక్రమాలను నిర్వహించబడుతాయని తెలిపారు.ఇందులో భాగంగా విద్యార్థులతో పాటు,యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు ఫోటోగ్రఫీ,షార్ట్ ఫిల్మ్ పోటీలలో ఉత్సాహంగా పాల్గొనాలని కోరారు.ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు,పోలీసు విధుల్లో పోలీసుల ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన 03 ఫోటోలు మరియు తక్కువ నిడివి 03 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈ నెల 25వ తేదీ లోపు జిల్లా వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్,10 %ఇ% 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వో కు అందజేయాలన్నారు.ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులుమూడనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలుఅత్యవసర సమయాల్లో పోలీసులు స్పందన ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను సైబర్ నేరాలు ఈవ్ టీజింగ్,ర్యాగింగ్ మత్తు పదార్థాల సేవనం వాటి అనర్ధాలు అవగాహన పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2024 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు,షార్ట్ ఫిల్మ్ లు మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 25 వ తారీఖు లోపు వరంగల్ సీపీ కార్యాలయంలోని పి. ఆర్. ఓ కు అందజేయాల్సి వుంటుందని తెలిపారు. విద్యార్థులకు వ్యాస రచన పోటీలు పోలీస్ ఫ్లాగ్ డే సందర్బంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు %Essay Writing Competition% నిర్వహించడం




జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు,ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు ఉన్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలియజేసారు.విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 28 వ తేదీ లోగా సమర్పించాలని,ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది అంతే కాకుండా జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు కూడా ప్రదానం చేయబడతాయని అన్నారు.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి బహుమతులు పొందాలని సీపీ సూచించారు. వ్యాసరచన అంశం
%Essay Topic%»»%Drugs Menace: Role of Police in Prevention and How Students Can Stay Away from Drugs%□□*
డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు పోటీలో పాల్గొనే విధానం.1. కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి పాల్గొనండి: .మీ పేరు, విద్యార్హత ఇతర వివరాలు నమోదు చేయండి.3. వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దానిని చిత్రం ఇమేజ్ లేదా ఫార్మాట్‌లో 500 పదాలు మించకూడదు అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయండి.మరిన్ని వివరాల కోసం 8712685050 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు.సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహించబోయే కార్యక్ర మాలలో, పోటీలలో విధ్యార్థులతో పాటు,ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమా లన్నింటినీ విజయవంతం చేయాల్సిందిగా వరంగల్ సీపీ పిలుపునిచ్చారు.

# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.గురువారం వరంగల్ లో నిర్మాణంలో ఉన్న వరంగల్ సూపర్ స్పెషాలిటి హాస్పటల్ ను కలెక్టర్ సందర్శించి సంబంధిత అధికారులతో సమావేశమై పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా భవనంలోని సివిల్, ఎలక్ట్రికల్ పనుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. ప్రతి అంతస్తు లోని నిర్మాణ స్తితి గతులను తెలుసుకొని, అట్టి నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, వైద్య పరికరముల అమరికను మరియూ మంచినీటి సౌకర్యాలు, రోడ్ల నిర్మాణం, మురుగు నీటి పారుదల తదితర గురించి తెలుసుకున్నారు. వివిద శాఖాధిపతులలో వారి శాఖలకు కేటాయించిన స్థలములో మార్పులు ఇతర అవసరాల గురించి చర్చించారు.ప్రతి దశలో పనుల పురోగతిని తనిఖీ చేస్తూ, అవసరమైన మౌలిక వసతులను సమకూర్చేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.ఈ సమావేశంలో యం. జి. యం. హాస్పటల్ సూపరింటెండెంట్ కిషోర్, కెఎం సి ప్రిన్సిపాల్ సంధ్యారాణి, ఆర్. ఎం. వోలు, వివిధ విభాగాల అధిపతులు, ఆర్. బి డిపార్ట్మెంట్ ఇజనీర్లు, ఎల్ టి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# 19న జరిగే ఉర్సు నరకాసుర వధ ఉత్సవాలకు క్రైమ్ అండ్ ట్రాఫిక్ డిసిపి రాయల్ ప్రభాకర్ను ఆహ్వానించిన.

## ఉర్సు నరకాసుర వద ఉత్సవ కమిటీ సభ్యులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఈనెల 19వ తారీకు న జరుగు నరకాసుర వద ఉత్సవాలకు శాంతి భద్రతల పరిరక్షణకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేస్తామని క్రైమ్ అండ్ ట్రాఫిక్ డీసీపీ రాయల ప్రభాకర్ అన్నారు నరకాసుర వద ఉత్సవ కమిటీ అధ్యక్షులు మరుపల్ల రవి ఆధ్వర్యంలో డీసీపీ రాయల ప్రభాకర్ గారికి పూల బోకే ఇచ్చి వినతిపత్రం ఇచ్చినారు దీపావళి పండుగ సందర్భంగా బొంబులను అమర్చి దహనం చేస్తామని సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ప్రజా ప్రతినిధులు అధికారులు పెద్ద ఎత్తున ప్రజలు తిలకించడానికి విచ్చేస్తారని అధ్యక్షులు మరుపల్ల రవి డిసిపి రాయల ప్రభాకర్ కి వివరించారు వరంగల్ ఏ ఎస్ పి శుభం ప్రకాష్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ మిల్స్ కాలనీ సీఐ బొల్లం రమేష్ ట్రాఫిక్ సిఐ సుజాతలకు నరకాసుర వధ ఉత్సవాలకు బందోబస్తు ఏర్పాటు చేయాలని వినతి పత్రములు ఇచ్చినారు వినతి పత్రం ఇచ్చిన వారిలో నరకాసురవద ఉత్సవ కమిటీ ప్రతినిధులు మరుపల్ల గౌతం, ఆవు నూరి రామ్మూర్తి, దూడే బాల కొమురెల్లి, వనం మధు, శెట్టి మోహన్ ,మాటేటి శ్యామ్, మరుపల్ల శివ, కాటం సతీష్, ద్రౌపతి సురేష్ లు ఉన్నారు.



# పోషణ మాసం ముగింపు ఉత్సవంలో పాల్గొన్న.

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

మాతా, శిశు సంపూర్ణ ఆరోగ్య రక్షణే లక్ష్యంగా రాష్ట్ర సర్కారు ముందు కెళ్తోందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. అందుకోసం ప్రతి ఏడాది పోషణ్ అభియాన్ పేరిట మాసోత్స వాలను నిర్వహిస్తున్నదని తెలిపారు. హనుమకొండ మిలీనియం కన్వెన్షన్ లో గురువారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ మాసం ముగింపు ఉత్సవానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, మహిళలు, గర్భిణీలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణ పై అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని చెప్పారు. ఐసిడిఎస్ లబ్ధిదారులైన గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగు పరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుంది అన్నారు. భావితరాలు పోషణ లోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు.ఒక కుటుంబం ఆరోగ్యంగా ముందుకు వెళ్లాలంటే కుటుంబంలో మహిళల పాత్ర ప్రత్యేకమని అన్నారు. పోషణ మాసంలో భాగంగా ఏర్పాటుచేసిన కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్, గర్భిణీలకు సామూహిక




సీమంతాలు, ఆరు నెలలు పూర్తయిన పిల్లలకు అన్నప్రాసనలు, అంగన్వాడి పూర్వ ప్రాథమిక విద్యకి నమోదైన పిల్లలకు అక్షరాభ్యాసంలోఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొని వారికి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీఎంహెచ్ ఓ, ప్రిన్సిపల్ సైంటిస్ట్ కెవికె, డి ఆర్ డి ఓ, అంగన్వాడీ టీచర్లు సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# నా ఇబ్బందులన్నీ వాళ్లకు చెప్పేశా

## మంత్రి కొండా సురేఖ ఆసక్తికర వ్యాఖ్యలు.

**నీలగిరి వార్త,**



తోటి మంత్రులతో వివాదం, తాజా పరిణా మాలపై మంత్రి కొండా సురేఖ, కూతురు సుస్మితతో కలిసి ఏఐసీసీ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో భేటీ అయ్యారు. సుమారు రెండున్నర గంటల పాటు కొనసాగిన ఈ సమావేశంలో మంత్రి కొండా సురేఖ తనపై జరుగుతోన్న కుట్రలను మీనాక్షి నటరాజన్ కు వివరించినట్లుగా తెలుస్తోంది. తనను, కుటుంబాన్ని, తన మనుషులను ఎవరెవరు ఎలా ఇబ్బందులు పెడుతున్నారో ఏకరువు పెట్టినట్లుగా సమాచారం. బీసీ మహిళలను అయిన తనను ఎన్ని కష్టాలకు గురి చేస్తున్నారో మీనాక్షికి వివరించి బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చెప్పి మంత్రి బయటకు వచ్చినట్లుగా తెలుస్తోంది. భేటీ అనంతరం మంత్రి కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ.తోటి మంత్రులతో తాను పడుతోన్న ఇబ్బందులు, ఆలోచనలు మీనాక్షి నటరాజన్ కు తెలిపానని అన్నారు. వారు కూడా తన అభ్యర్ధనను విని మంత్రులతో కూర్చొని మాట్లాడి త్వరలోనే అన్ని సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లుగా పేర్కొన్నారు. నా బాధలు అన్ని వారితో పంచుకున్నానని, వాళ్లు ఇచ్చిన ఆదేశాల మేరకు తాను ముందుకు వెళ్తానని మంత్రి కొండా సురేఖ స్పష్టం

# న్యూ లక్ష్మీపురం కేజీబీవీ హాస్టల్‌లో ఉచిత ఆరోగ్య శిబిరం

**ముదిగొండ, అక్టోబర్ 16, నీలగిరి వార్త.**

ముదిగొండ మండలంలోని న్యూ లక్ష్మీపురం కేజీబీవీ హాస్టల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అంకం అరుణాదేవి ఆధ్వర్యంలో గురువారం ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా హాస్టల్ ఆవరణలో నీరు నిల్వ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులను నివారించేందుకు విద్యార్థినులు పరిశుభ్రత పాటించాలని వైద్యాధికారి సూచించారు. చేతుల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతతో పాటు కిషోర బాలికలకు నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.అలాగే క్యాన్సర్, టోబాకో వినియోగం, మానసిక ఆరోగ్యం గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో కీలక అవయవాలకు రక్తప్రసరణ కొనసాగించే సీపీఆర్ ప్రాధాన్యతను విద్యార్థినులకు వివరించారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ మధుసూదణరావు, సూపర్‌వైజర్లు లత, పద్మావతి, ఏఎన్ఎం రత్నకుమారి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ముదిగొండలో మండల స్థాయి క్రీడల పండుగ

**ముదిగొండ, అక్టోబర్ 16, నీలగిరి వార్త.**

ముదిగొండ మండల స్థాయి క్రీడలు ఈ నెల 17, 18 తేదీల్లో ఘనంగా జరుగనున్నాయి. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక సెయింట్ ఆన్స్ హైస్కూల్‌లో ఈ క్రీడా పోటీలు నిర్వహించబడుతున్నాయి.బాలబాలికల విభాగాలలో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ పోటీలు జరగనున్నాయి. 17వ తేదీన బాలికల క్రీడలు, 18వ తేదీన బాలుర క్రీడలు నిర్వహించబడతాయి. ఉదయం 9 గంటలకు అన్ని జట్లు హాజరుకావాలని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా హెచ్.ఎం. వెంకటరామిరెడ్డి, నిర్వాహక కార్యదర్శిగా ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. మండల విద్యాశాఖాధికారి రమణయ్య ఈ క్రీడలకు అధ్యక్షత వహిస్తున్నారు.విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.




# అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం ముదిగొండ సీఐ మురళి హెచ్చరిక

**ముదిగొండ,అక్టోబర్ 16, నీలగిరి వార్త.**

ముదిగొండ మండలంలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇసుక రీచ్‌ల వద్ద పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అక్రమ రవాణాకు పాల్పడితే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని ముదిగొండ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ) ఓ. మురళి స్పష్టం చేశారు.ముఖ్యంగా పెద్ద మండవ, గంధసిరి, మల్కాపురం ఎక్స్ రోడ్డు వంటి ప్రాంతాల్లో పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. నిబంధనలు పాటించకుండా ఇసుక తరలిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ, ప్రజాహితాన్ని దృష్టిలో ఉంచుకునే ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ఇసుక అక్రమార్కులకు ఇది గట్టి హెచ్చరికగా మారింది..



# ఫార్మసీ ఆఫీసర్స్ సమస్యలు పరిష్కరిస్తా

## ముఖ్యమంత్రి హామీ.

## స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లా కు వచ్చిన సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్స్ లో మధ్యాహ్నం రెండు గం. లకు స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ ముఖ్యమంత్రి ని స్వయంగా కలిసి ఈ క్రింది ప్రధాన సమస్యలు మీద రీప్రజెంటేషన్ ఇచ్చి మాట్లాడటం జరిగింది.ప్రధాన సమస్యలు1. మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా పరీక్షలు వ్రాసిన ఫార్మసీ ఆఫీసర్స్ కు వెంటనే ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ రిలీజ్ చేసి అర్హత పొందిన వారికీ వెంటనే నియామక ఉత్తర్వులు ఇవ్వాలి.,హై కోర్ట్ నుండి ఎటువంటి స్టే లేదు 2. 104 సర్వీస్ లో పనిచేసిన ఫార్మసీ ఆఫీసర్స్ అందరికి ఏప్రిల్, 2025 నుండి కంటిన్యూ యేషన్ ఇచ్చి వెంటనే ఏడు నెలలు వేతనాలు ఇవ్వాలి.అలాగే నాన్ నోటిఫైడ్ పోస్ట్స్ లలో దగ్గరి ప్లేసెస్ లో కి మెర్జ్ చేయాలి.3. క్లియర్ వేకెన్సీ పోస్ట్ లలో అడ హాక్ ప్రమోషన్స్ ఇవ్వాలి. 4.ఫార్మసీ ఆఫీసర్స్ కు విపరీతమైన పనిభారం ఉన్నందున అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ముగ్గురు ఫార్మసిస్టులను నియమించాలి.5. డి హెచ్, డి ఎం ఇ, టి వి వి పి పరిధిలో పనిచేస్తున్న ఫార్మసీ ఆఫీసర్స్ సీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్, చీఫ్ ఫార్మసీ ఆఫీసర్లను అన్ని జిల్లాల్లో సెంటర్ మెడిసిన్ స్టోర్స్ లలో డిప్యూటేషన్ మీద తీసుకుని పని చేయించు కోవడం వల్ల మిగిలిన వారికీ విపరీతంగా పని భారం పడుతుంది. కాబట్టి సి యం యస్ లలో పని చేయడానికి డి హెచ్, డి యం ఇ, టీ వి వి %జూఊ% కంట్రోల్ లో కొత్త పోస్ట్స్ శాంక్షన్ చేయాలి.6. నూతనంగా ఏర్పాటు చేసిన 23 జిల్లాల్లో ని ఫార్మసీ స్టోర్స్ లలో, వాక్సిన్ స్టోర్స్, మలేరియా స్టోర్స్, లెప్రసీ స్టోర్స్,లలో జిల్లా ఫార్మసీ ఆఫీసర్ పోస్ట్స్ శాంక్షన్ చేయాలి.7. పల్లె, భస్తీ దవాఖానాల్లో ఫార్మసీ ఆఫీసర్ పోస్టులు సాంక్షన్ చేయాలి 8. జీ ఓ యం యస్. నెం. 1188తేది. 14.08.2024 ఫైనాన్స్ డిపార్ట్మెంట్, ఫార్మసీ ఆఫీసర్స్ కు 22,750 వేతనం ఇస్తున్నారు. గతం లో ఇచ్చిన మాదిరి గా 27,599 వేతనం ఇవ్వాలి.9. రాష్ట్ర స్థాయిలో డైరెక్టర్ ఆఫ్ ఫార్మసీ ఏర్పాటు సి డిప్యూటీ డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్ట్స్ డి యం ఇ, డి హెచ్, టీ వి వి పి లలో శాంక్షన్ చేయాలి.10. అన్ని జిల్లాల్లో ని టీచింగ్ హాస్పిటల్స్ లలో క్లినికల్ ఫార్మసీ డిపార్ట్మెంట్స్ నెలకొల్పి అందులో అర్హత కలిగిన బి.ఫార్మసీ, యం. ఫార్మసీ, డాక్టర్ ఆఫ్ ఫార్మసీ చదివిన వారిని నియమించాలి.11. ఇన్ సర్వీస్ ఫార్మసీ ఆఫీసర్స్ ను డైటీషియన్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్, డ్రగ్స్ అనలిస్ట్ పోస్ట్స్ భర్తీ లో 30%రిజర్వేషన్ ఇవ్వాలి.12. టీ వి వి పి లలో పని చేస్తున్న ఉద్యోగుల కు 010 హెడ్ ఆఫ్ అకౌంట్ కిందకు తీసుకొచ్చి ప్రతీ నెల మొదటి తేదీన వేతనాలు ఇవ్వాలి. అలాగే ఫార్మసిస్ట్ లకు ఫార్మసీ ఆఫీసర్ జీ.ఓ యం యస్ నెం. 71 తేది 25.04. 2025 అమలు చేయాలి.పైన తెలిపిన ప్రధాన సమస్యలు మీద ముఖ్యమంత్రి తో స్వయంగా చర్చించడం జరిగింది. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా అన్ని సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చినారు.

# హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను సందర్శించి పోలీస్ కమిషనర్

వరంగల్ బీరు నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం హసన్ పర్తి పోలీస్ స్టేషన్ ను తొలి సారిగా సందర్శించారు. ఈ సందర్బంగా కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, హసన్ పర్తి ఇన్స్ స్పెక్టర్ చేరాలు పోలీస్ కమిషనర్ కు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి స్టేషన్ పరిధిలో లోని గ్రామాలు, ఎలాంటి ఫిర్యాదులు అధికంగా నమోదవుతాయి. నేరాల నేరాల నియంత్రణకై తీసుకుంటున్న చర్యలు, రౌడీ షీటర్లు, అనుమానిత వ్యక్తుల వివరాలతో పాటు స్టేషన్ అధికారులు, సిబ్బంది నిర్వహిస్తున్న విధులపై సీపీ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు, హన్మకొండ – కరీంనగర్ ప్రధాన రోడ్డు మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యలపై సీపీ ఆరా తీశారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ బాధితులకు పారదర్శకంగా న్యాయం అందించాలని, నీతి, నిజాయితీగా విధులు నిర్వహిస్తూ ప్రజలు అభిమానాన్ని పొందాలని పోలీస్ కమిషనర్ సూచించారు.



# కన్స్ట్రక్షన్ డెమాలిషన్ ప్లాంట్ ఏర్పాటు కు చర్యలు చేపట్టండి

సిడిఏంఏ డా.టి కే శ్రీదేవి -హైదరాబాద్ నుండి దృశ్య మాధ్యమం ద్వారా సమీక్ష- వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కమిషనర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కన్స్ట్రక్షన్ డెమాలిషన్ ప్లాంట్ ఏర్పాటు కు చర్యలు చేపట్టాలని కమిషనర్ ఫర్ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సి డి ఏంఏడా.టి కే శ్రీదేవి అన్నారు.గురువారం హైదరాబాద్ నుండి దృశ్య మాధ్యమం ద్వారా నిర్వహించిన సమీక్ష సమావేశం లో నగరం నుండి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భం గా సి డి ఏం ఏ నగరం లో చేపట్టనున్న బయో మైనింగ్ తో పాటు కన్స్ట్రక్షన్ డెమలిషన్ ప్లాంట్ ఏర్పాటు పురోగతిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే ఆర్ ఎఫ్ పి పిలవడం జరిగిందని టెండర్ ప్రక్రియ పూర్తిచేసి ఏర్పాటుకు వేగవంతంగా చర్యలు చేపడున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎస్ ఈ సత్యనారాయణ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఈ ఈ మహేందర్ పాల్గొన్నారు.



# జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహిస్తున్న 5వ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్ ప్రారంభించిన

## వరంగల్ ఎం.పీ, మేయర్, కలెక్టర్,

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

అథ్లెటిక్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,తెలంగాణ అథ్లెటిక్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో హన్మకొండ లోని జే ఎన్ ఎస్ స్టేడియం లో నిర్వహిస్తున్న 5వ ఇండియన్ ఓపెన్ అండర్- 23 అథ్లెటిక్స్ కాంపిటీషన్- 2025 క్రీడా పోటీలను లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ లతో కలిసి ప్రారంభించిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి ఈ సందర్భం గా అథ్లెటిక్స్ పరుగు పందెం లో విజయం సాధించిన విజేతలకు అతిథులు మెడల్స్ ను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమం లో హన్మకొండ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షులు వరద రాజేశ్వరరావు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ అజీజ్ ఖాన్ జిల్లా స్పోర్ట్స్ అధికారి అశోక్ సీనియర్ అథ్లెట్ కిషన్ సి బి ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# కేయూ మహిళ ఇంజనీరింగ్ కళాశాల కేర్ టేకర్ గా

## డాక్టర్ శాగంటి శ్రీనివాస్ నియామకం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాకతీయ విశ్వవిద్యాలయం మహిళ ఇంజనీరింగ్ కళాశాల కేర్ టేకర్ గా డాక్టర్ శాగంటి శ్రీనివాస్ ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. బిక్షాలు సూపర్ డెంట్ బి. వీరు నాయక్ గురువారం నియమించారు. శ్రీనివాస్ గతంలో దూర విద్యా కేంద్రం కేర్ టేకర్ గా రెండు పర్యాయాలు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ గాను పనిచేశారు. శ్రీనివాస్ దూర విద్యా కేంద్రం ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా మూడుసార్లు గెలుపొందారు. ప్రస్తుతం దూరవిద్యా కేంద్రం అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. శ్రీనివాస్ నియామకం పట్ల ఇంజనీరింగ్ కళాశాల బోధనేతర సిబ్బంది సంజయ్, యాదగిరి, రాజేష్, తిరుమల్ సింగ్, సాయి, ఫిరోజ్, సుమన్, తాజ్, మధు తదితరులు శ్రీనివాస్ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థులకు మైక్రోసాఫ్ట్ సర్టిఫికెట్స్ !

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్మాన్ ఆర్గనైజేషన్ వారి టై అప్ కూడుకున్న మైక్రోసాఫ్ట్ ఈ వై కండక్ట్ చేసిన ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెంట్ పాస్పోర్ట్ మీద జరిగిన నాలుగు మాడ్యూల్స్ లో జనరల్ , స్కిల్స్ సెక్షన్లలో విజయం సాధించి మైక్రోసాఫ్ట్ కి సంబంధించిన సర్టిఫికెట్లను పొందారు. ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ ఎంసీఏ విద్యార్థులు మొత్తం 17 మందికి ఈ సర్టిఫికెట్లు పొందారని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎల్ జితేందర్ ,సభ్యులు అజ్మీర రాజేష్ పాల్గొనడం జరిగింది




# నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాల శాఖ ద్వారా అందించాలి






## రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నూతన ఓటర్లకు గుర్తింపు కార్డులను తపాలా శాఖ ద్వారా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ లోని రాష్ట్ర ముఖ్య ఎలక్టోరల్ అధికారి కార్యాలయం నుండి ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు-కలెక్టర్లు, సహాయ ఎన్నికల అధికారులు, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎలక్ట్రోరల్ అధికారి మాట్లాడుతూ నూతనంగా ఓటర్లుగా నమోదైన ప్రతి ఒక్కరికి తపాలా శాఖ ద్వారా ఓటర్ గుర్తింపు కార్డులను పంపిణీ చేయాలని తెలిపారు. ఓటరు జాబితాలో 100 సంవత్సరాల వయసు కలిగిన ఓటర్లను గుర్తించి వారి వయసును తగిన ఆధారాలతో సమర్పించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఫారం 6, 7, 8 దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ విసిలో డిఆర్ఓ ఆర్డీవో వరంగల్ ఇన్చార్జ్ విజయలక్ష్మి, నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి సంబంధిత తహసీల్దార్లు పాల్గొన్నారు

# భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు

## బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భవన నిర్మాణ నిబంధనలు పాటిస్తేనే అనుమతులు జారీ చేస్తామని బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయి స్పష్టం చేశారు.నూతన భవనాల నిర్మాణాలకు అనుమతుల మంజూరు బడా భవన నిర్మాణాలకు ఆక్యుపేన్సి సర్టిఫికెట్ ల జారీకై గురువారం కమిషనర్ నగర పరిధి లోని ఎక్సైజ్ కాలనీ, శ్రీనివాస కాలనీ, బ్యాంక్ కాలనీ, సాయి గణేష్ కాలనీ, చింతగట్టు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి లో పర్యటించి నమోదు చేసిన వివరాలను కొలతలు వేసి పరిశీలించారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ భవన నిర్మాణాల అనుమతులకోసం దరఖాస్తు చేసిన నేపథ్యం లో సూచించిన ధృవ పత్రాలు నమోదు చేసి నిబంధనలు పాటిస్తే చట్టం కు లోబడి అనుమతులు, ఆక్యుపెన్సీ మంజూరు చేస్తామని, నిబంధనలు ఉల్లంఘించే వారికి అనుమతులు ఇవ్వడం జరగదని కమిషనర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసిపిలు యెర్షాద్ రజిత తదితరులు పాల్గొన్నారు



# ధాన్యం, పత్తి, మక్క కొనుగోలు పై సమగ్ర కార్యాచరణ.

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ జిల్లా వ్యవసాయ పరిధిలో వచ్చే ధాన్యం, పత్తి, మక్క మైజ్ పంటల కొనుగోలు ప్రక్రియపై కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సమీక్షా సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని, పంటల కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ధాన్యం, పత్తి, మైజ్ తదితర పంటలను ప్రభుత్వ మద్దతు ధరలపై కొనుగోలు చేయడంలో ఏ విధమైన ఆలస్యం చోటు చేసుకోకూడదని, ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.రైతులకు రైతు పంట నమోదు, కొనుగోలు కేంద్రాల లభ్యత, మద్దతు ధరలు, తూకపు యంత్రాల సక్రమ వినియోగం, శుద్ధి, టార్పాలిన్స్, గోదాములు వంటి అంశాలపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజాప్రతినిధులు, రైతు సమాఖ్యల సహకారంతో సమాచారాన్ని గ్రామ స్థాయిలో చేరాలని సూచించారు.కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా నీటి, విశ్రాంతి, మౌలిక వసతులు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ప్రతి మండల వ్యవసాయ అధికారి తాము పర్యవేక్షించే




ప్రాంతంలోని కొనుగోలు కేంద్రాల పనితీరును నిత్యం పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , జిల్లా సహకార అధికారి నీరజ, జిల్లా ఉద్యానవన అధికారి శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ,మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ రంజిత్ రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు దామోదర్ రెడ్డి,, మండల వ్యవసాయ శాఖాధికారులు, ఎంఈఓ లు, హెచ్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# 18న బిసి రాష్ట్ర బంద్ ను జయప్రదం చేయండి

## బహుజన లెఫ్ట్ పార్టీ- బిఎల్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,యస్, సిద్దిరాములు

**జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త..**

42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ చేర్చాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ 18 న బిసి రాష్ట్ర బంద్ కు మద్దతుగా బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్ పి పాల్గొంటుదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యస్, సిద్దిరాములు తెలిపారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిఎల్ టీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోసిద్దిరాములు మాట్లాడుతూ .స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్ అమలు చేయడానికిరాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని బిసి కులాల ప్రజలు బిజెపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు 18 బిసి రాష్ట్ర బంద్ లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని దండి వెంకట్ పిలుపునిచ్చారు. 42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ చేర్చే భాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదేనని దండి వెంకట్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్లను ప్రకటించినప్పుడు అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీ లు ఇప్పుడు 9వ జీవో పై హైకోర్టు స్టే ఇవ్వడంతో మాట మార్చి మొత్తం నెపం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నించడం భావ్యం కాదన్నారు.18 బిసి రాష్ట్ర బంద్ కు ఎస్సీ, ఎస్టీ, మత మైనారిటీల ప్రజలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా అన్ని వ్యాపార వాణిజ్య సంస్థ లు,బ్యాంకు లు ఆర్ టీసి,సంస్థలు బంద్ కు మద్దతు ఇచ్చి బంద్ లో పాల్గొన్నాలని విజ్ఞప్తి చేశారువిలేకరుల సమావేశంలో బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర సహాయకార్యదర్శి వడ్ల సాయి,జిల్లా నాయకురాలు కృష్ణ,కే, గంగ మణి, కుచనిశ్రీ నివాస్,చౌకి ప్రసాద్, గురూమూర్తి తదితరులు పాల్గొన్నారు.




# కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలి

## బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శివరాములు డిమాండ్.,

**జిల్లా ప్రతినిధి నీలగిరి వార్తలు..**



బీసీ సంక్షేమ సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలో ఉన్న బీసీ కుల బాంధవులకే కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి ఇవ్వాలని బీసీ కుల బాంధవులు కోరుకుంటున్నారు. అందుకు నిదర్శనంగా బీసీ కామారెడ్డి లో 42% డిక్లరేషన్ రాహుల్ గాంధీ మరియు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కామారెడ్డి లో ప్రకటించినారు. దానిని దృష్టిలో పెట్టుకొని కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులను బీసీలకు ఇచ్చి న్యాయం చేస్తారని బీసీనాయకులు డిమాండ్ చేస్తున్నారు. బీసీ నాయకులుమాట్లాడుతూ బిసి కుల బాంధవులకు ఆంగ్లేయుల పాలన నుండి ఇప్పటివరకు బీసీలకు అన్యాయమే జరుగుతుందన్నారు. బీసీలు కులాలు వేరైనా వారి రక్తము ఒకటే కాబట్టి బీసీ కులాల పట్ల అభిమానం చూపుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏ రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని మా కామారెడ్డి జిల్లాకు న్యాయం జరుగుతుందని మేము బీసీ కులాల తరఫునకోరుకుంటున్నాం. కామారెడ్డి జిల్లాకు పిసిసి అధ్యక్షులు మరియు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు శ్రీ మమ్మద్ అలీ షబ్బీర్ చొరవ తీసుకొని కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు బీసీలకే పట్టణ స్థానికులకే అవకాశం కల్పించాలని బీసీ కులాలు నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై గందరగోళ సృష్టించిన కాంగ్రెస్ సర్కార్....

- పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చన్న హైకోర్టు ,
- సుప్రీంకోర్టు తీర్పుతో
లోకల్ ఎలక్షన్స్ ఉంటాయో.. ఉండవో అయోమయ స్థితి..
- కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు...
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న గ్రామ పాలనను గాడిలో పెట్టే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని , రెండేళ్ల కాలంగా గ్రామ పరిపాలన వ్యవస్థ సక్రమంగా లేక నేడు గ్రామాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని దుర్భర స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు( ఈజీఎస్) తో జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనుల ఘనత తమదేనని , గ్రామ ప్రజానీకాన్ని మోసం చేస్తూ ఇన్నేళ్లుగా గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్ళ దీసుకొచ్చిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లతో స్థానిక సంస్థల ఎన్నికలు వెళతామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు హైకోర్టు , సుప్రీంకోర్టు షాక్ ఇచ్చిందన్నారు. పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ఎన్నికలు ఉంటాయో , ఉండవో ననే గందరగోళ, అయోమయ పరిస్థితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి, రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. అసలే గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గడ్డుకాల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో రాజకీయ అధికారాలను చేపట్టాలని అనుకుంటున్న గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డు పరిస్థితి ఎదురవుతోందన్నారు. గ్రామస్థాయి లోనిల దొక్కుకో వాలనుకుంటున్న నాయకులకు పంచాయతీ, పరిషత్ ఎన్నికలు కీలకమని భావిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ ఎన్నికలను చాలా వరకూ వివాదాల్లోకి నెట్టేసిందన్నారు.



స్థానిక సంస్థల ఎన్నికలను కోర్టు కేసుల్లో పెట్టించి బీసీ రిజర్వేషన్లు అంశంతో కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు.. బీసీల రిజరేవ్షన్ అంశం తేలే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ఆలోచన కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలతో మొత్తం మీద ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఇప్పట్లో లేదని స్పష్టంగా అర్థమవు తుంద న్నారు.. బీసీ రిజర్వేషన్లకు హామీ ఇచ్చాం .. జీవోలు ఇచ్చేసి.. ఎన్నికలకు వెళితే కోర్టు కేసుల్లో పడితే ఇబ్బందులు వస్తా యని తెలిసికూడా ఈ వ్యవహారంలో ఇతర పార్టీల మీద బురదచల్లలనే దుర్మార్గపు ఆలోచనతో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని సవరించుకండా రిజర్వేషన్లు ఇవ్వలేని పరిస్థితులు ఉంటే , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీని దింపేసి రాహుల్ ను ప్రధానిని చేసి రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటనలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. రిజర్వేషన్లు అసాధ్యమని తెలిసినప్పుడు ఓ జీవో జారీ చేసి..కోర్టుల ద్వారా ఓకే చేయించుకోగలమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలా అనుకుంది..? రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రాసెస్ చెల్లుబాటు కాదని న్యాయనిపుణులు చెబుతున్నారని , హైకోర్టు , సుప్రీంకోర్టు తీర్పు లు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ల తో నే ఎన్నికలకు వెళ్తామన్న కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే , ఇప్పట్లో లోకల్ ఎలక్షన్స్ నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల బిల్లు రాక కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం

**ఉమ్మడిజిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు డబ్బులు ఖాతాలో పడడం లేదని గ్రామస్తులు నాగ్లూర్ పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కామారెడ్డి జిల్లా గాంధారి మండల్ నాగ్లూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు కట్టుకునే వారికి డబ్బులు పడడం లేదని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కొంతమందికి ఇంద్రమ్మ ఇల్లు వచ్చిన కానీ రాలేవని అంతేకాకుండా కట్టుకున్న వాళ్లకు డబ్బులు ఖాతాలో పడడం లేదని ప్రజలు పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు పంచాయతీ కార్యదర్శి ని గ్రామస్తులు డబ్బులు పడడం లేదని అడగక ఆమె సమాధానం చెప్పకుండా వెళ్ళిపోతుంది గ్రామంలో సమస్యలు కూడా ఏం పట్టని విధంగా గ్రామపంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తుందని గ్రామస్తుల ఆరోపిస్తున్నారు పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు గ్రామంలో డ్రైనేజీలు తీయించడం లేదని గ్రామంలో వాటర్ సమస్య కూడా ఉందని గ్రామస్తులు ఆమె దృష్టికి తీసుకువెళ్లగా డబ్బులు లేవని చెప్పగా గ్రామస్తులు కలిసి చందాలు వేసుకొని బోరు మంచి చేపించుకోవడం జరిగిందని గ్రామస్తులు అంటున్నారు పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యం వల్లనే ఇందిరమ్మ ఇండ్లు డబ్బులు పడడం లేదంటూ గ్రామస్తులు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి పై ఆరోపిస్తున్నారు ఉన్నతాధికారులు స్పందించి నాగ్లూర్ పంచాయతీ కార్యదర్శిని బదిలీ చేయాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఎంపీడీవో స్పందించి ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారికి డబ్బులు రాలేదని ఎక్కడ పెండింగ్ ఉందో ఎంపీడీవో స్పందించి గ్రామాన్ని సందర్శించి ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న వారికి డబ్బులు ఇప్పించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు



# 42 శాతం రిజర్వేషన్లు అమలు అయిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి....

## బీసీ సంఘాల ఐక్య వేదిక

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త:**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తరువాతే రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కరీంనగర్ జిల్లా బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ట్రస్మా కన్వీనర్ సొగాని కొమురయ్య ని మర్యాద పూర్వకంగా కలిసి 18న రాష్ట్ర వ్యాప్త బంద్ కు సహకరించాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది. సానుకూలంగా స్పందించి బంద్ కు పూర్తి స్థాయిలో సహకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే కరీంనగర్ ఆర్టీసీ ఆర్ఎం రాజు కూడా వినతి పత్రం సమర్పించడం జరిగింది. సానుకూలంగా స్పందించి బంద్ కు సహకరిస్తామని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ పై హైకోర్టు స్టే విధించడాన్ని వ్యతిరేకిస్తూ అన్ని బీసీ సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీ గా ఏర్పడి నిరసన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేసి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీ లకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని లేని పక్షంలో బీసీ ల పక్షాన తీవ్ర ప్రతిఘటన ఉంటుందని తెలిపారు.బీసీ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతి నేతలు హైకోర్టులో కేసు వేసి స్టే తీసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ 18 న రాష్ట్ర వ్యాప్త బంద్ కి పిలుపు నివ్వడం జరిగిందని ఇట్టి బంద్ కు జిల్లా లోని అన్ని విద్యా వ్యాపార సంస్థలు ఆర్టిసి వారు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక నాయకులు ఎన్నం ప్రకాష్, అది మల్లేశం, కేశిపెద్ది శ్రీధర్ రాజు, నాగుల కనకయ్య గౌడ్, రాచమల్ల రాజు, రంగు సంపత్ గౌడ్, దొగ్గలి శ్రీధర్, మంతెన కిరణ్, మదాసు సంజీవ్, నారోజు రాకేష్ చారి, సిరిశెట్టి రాజేష్, గాలి రవి యాదవ్, నర్సింగోజు శ్రీనివాస్, పెంట శ్రీనివాస్, నితిన్, దేవరకొండ సంతోషి, తదితరులు పాల్గొన్నారు.



# మానవతా హృదయం చూపిన ఎల్లుబాబు మరియమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ఎల్లారెడ్డి పట్టణం 6వ వార్డు గాంధీనగర్ కాలనీకి చెందిన కుంచెం మరియమ్మ గురువారం అనారోగ్యంతో కన్నుమూశారు. ఆమె మరణవార్త తెలిసిన వెంటనే అదే వార్డుకు చెందిన ఎర్రోళ్ల ఎల్లుబాబు (ఎల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు) స్వయంగా బాధిత కుటుంబాన్ని సందర్శించారు. మరియమ్మ కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి దుఃఖంలో భాగస్వామ్యమయ్యారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి అండగా నిలుస్తూ రూ.2,000 నగదు సహాయం అందించారు. మరియమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.బాదలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా ఎల్లుబాబు మాట్లాడుతూ మన సమాజంలో ఎవరైనా కష్టాల్లో ఉన్నా వారితో భౌతికంగా, ఆర్థికంగా అండగా ఉండడం మన అందరి బాధ్యత. మరియమ్మ కుటుంబం ఎల్లారెడ్డి ప్రజల మద్దతుతో త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. గాంధీనగర్ కాలనీ వాసులు, పార్టీ నాయకులు, స్థానికులు ఈ సందర్భంలో పాల్గొని మరియమ్మకు నివాళులర్పించారు.



# వేములవాడ అర్బన్ మండల పరిధిలో పోషణ మాస ఉత్సవాలు

## ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య ఆధ్వర్యంలో

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం మారుపాక రైతువేదిక భవనములో పోషణ మాసము సందర్భముగా గురువారం రోజున పోషణ మహా ప్రోగ్రాం నిర్వహిం చడము జరిగినది ఈ కార్యక్రమంలో 15 మంది గర్భిణీలకు శ్రీమంతాలు చేయడమైనది 5 గురు పిల్లలకు అన్నప్రసన కార్యక్రమము ప్రిస్కూల్ పిల్లలకు అక్షరభ్యాసము కార్యక్రమము చేయడము జరిగినది ఈ కార్య(క్రమములో ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య సుప్రవైజర్ అంజమ్మ పోషన్ అభియాన్ రాజుకుమార్ సిరిసిల్ల డి డబ్లయు ఆఫీస్ నుండి డి హబ్ దేవిక చైల్డ్ లాయిన్ సాయిరాం మారుపాక సబ్ సెంటర్ ఏఎన్ఏం సుజాతగా ఆశా వర్కర్ అర్బన్ సెక్టారు మరియు నాంపల్లి సెక్టారు అంగన్వాడీ కేంద్రల టీచర్లు గర్భిణీలు చిన్న పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్కే డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫుడ్ ఫెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

స్థానిక ఆర్కే డిగ్రీ కళాశాలలో నేడు ఘనంగా ఫుడ్ ఫెస్ట్ ప్రోగ్రాము నిర్వహించడం జరిగింది. అక్టోబర్ 16, వరల్డ్ ఫుడ్ డే సందర్భంగా ఫుడ్ ఫెస్ట్ ఏర్పాటు చేసి, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి రావడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూవిద్యార్థులు తమ సృజనాత్మకతను మరియు నైపుణ్యాలను ప్రదర్శిస్తూ, ప్రాంతీయ వంటకాల వైవిధ్యాన్ని చూపించారని తెలిపారు. అలాగే వారు విద్యార్థులతో మాట్లాడుతూ, ఆత్మవిశ్వాసం పెంపొందిం చుకోవాలని మరియు మన సంస్కృతిని ప్రతిబింబించేలా మంచి నడవడిని అలవరచుకోవాలని తెలిపారు.విద్యార్థులు ఈ ఫుడ్ పేస్ట్ లో పాల్గొని వివిధ రకాల వంటకాలను చేసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థులు మరియు యువత ఉన్నత ఆశయాలతో8 పనిచేసి భావిభారత అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆహారము ఎప్పుడు వృథా చేయకూడదని, వీలైనంతవరకు పేదలకు ఆహారము అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే తాటిపల్లి వెంకట రమణా రెడ్డి, కళాశాల సీఈవో డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి,యూనివర్సిటీ ప్రొఫెసర్లు విద్యావర్ధిని, టి యు ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ అపర్ణ , టి యు సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ సుధాకర్ గౌడ్, డా॥ఎ జవేరియా, డా॥ఎనాగరాజు , చైర్మన్ భాస్కర్ రావు, డీన్ నవీన్ కుమార్, కో ఆర్డినేటర్ దత్తాత్రి, ప్రిన్సిపల్స్ గోవర్ధన్ రెడ్డి, గంగాధర్ మరియు వైస్ ప్రిన్సిపల్స్, అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిని సన్మానించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన గుడిసె సదానందంను గురువారం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు తన క్యాంపు కార్యాలయంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు రామతీర్థపు రాజు నిమ్మశెట్టి విజయ్ గోష్కుల రవి సిరిగిరి రాంచందర్,గోలి మహేష్ జోగిని శంకర్ వెంకట్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,సత్తిరెడ్డి,నీరటి మల్లేశం,సందీప్,పందుల శ్రీనివాస్,ఆసద్,రాకేష్,రావికంటి,దేవరాజు,చింతపంటి సాయి,సుంకపాక రాజు తదితరులు పాల్గొన్నారు




# భక్తులకు రాజన్న దర్శనం నిరంతరంగా కొనసాగాలి

ప్రచార రథంపై దేవుడి దర్శనం ఎలా కల్పిస్తారు

రాజన్న ఆలయం పురాతన ఆలయం రాతి కట్టడాలే నిర్మించాలి..

5 వేలకు పైగా చిరు వ్యాపారస్తులున్నారు వారి జీవనోపాధి ఎట్లా..?

ఆలయ ఉద్యోగులకు జీతభత్యాలు ఎలా చెల్లిస్తారు..

సమ్మక్క సారక్క మహాశివరాత్రి జాతర తర్వాతే రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయాలి- నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం నిరంతరంగా కొనసాగాలని చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు గురువారం ఆయన నివాసంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఈ సందర్భంగా చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రాజన్న ఆలయాన్ని మూసివేస్తున్నారని వస్తున్న ప్రకటనలు భక్తుల్లో గందరగోళం సృష్టిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న దర్శనం ఎల్ఈడీ స్క్రీన్‌పై చూపిస్తామని, ప్రచార రథంపై దేవుడిని చూపిస్తామని చెబుతున్నారు..ప్రచార రథం చుట్టూ భక్తులు తిరగాలా? ఇది ఏ విధమైన ఆలోచన?" అని ప్రశ్నించారు.భక్తుల మనోభావాలను గౌరవిస్తూ జాతరలు ముఖ్యంగా సమ్మక్క సారక్క మహాశివరాత్రి వరకు ఆలయాన్ని మూసి వేయకుండా దర్శనం నిరంతరంగా కొనసాగించాలన్నారు.రాజన్న ఆలయం చుట్టుపక్కల 5 వేలకుపైగా చిరు వ్యాపారులు తమ జీవనోపాధి సాగిస్తున్నారు. ఆలయం మూసివేతతో వారి జీవితాలు దెబ్బతింటాయి అని ఆవేదన వ్యక్తం చేశారు.అప్పులు చేసి షాపులు నడుపుతున్న వ్యాపారులు తీవ్ర ఆర్థిక కష్టాల్లో పడతారు అని ఆందోళన వ్యక్తం చేశారు.మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాజన్న ఆలయం పురాతన కట్టడం కావడంతో కాంక్రీటు నిర్మాణాలు కాకుండా కృష్ణ శిలలతో రాతి కట్టడాలే నిర్మించాలని సూచించారు. యాదాద్రి ఆలయాన్ని కేసీఆర్ నల్లరాతితో అద్భుతంగా నిర్మించిన విషయం అందరికీ తెలిసిందే అని అన్నారు . అలాగే రాజన్న ఆలయాన్నీ ఆ శైలిలోనే అభివృద్ధి చేయాలి అన్నారు.అదే విధంగా ఆలయ విస్తరణలో భూసేకరణ సమయంలో ఒక్కో ఎకరాకు రూ.93 లక్షల పరిహారం చెల్లించి 35 ఎకరాల మేర విస్తరణ జరిపినది కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం కాలంలోనేనని గుర్తు చేశారు. ఆలయ అభివృద్ధి ఎంత వ్యయంతో జరుగుతుందో, ఎందుకు స్పష్టత ఇవ్వడం లేదని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. భక్తుల సౌకర్యాలకే ప్రాధాన్యం ఇవ్వాలి, ముందుగా క్యూ కాంప్లెక్స్, అన్నదాన సత్రాలు నిర్మించండి. గర్భగుడిలో పిల్లర్లు తీయడం, పెద్ద మెషిన్లతో తవ్వకాలు చేయడం వల్ల ఆలయానికి పగుళ్లు వస్తే బాధ్యత ఎవరిది?" అని ప్రశ్నించారు.జాతరలను దృష్టిలో ఉంచుకుని మూడు నెలల తర్వాతే అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. రాజన్న దర్శనం భక్తులకు నిరంతరంగా కొనసాగిస్తూ వారి మనోభావాలను కాపాడాలని మీడియా ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయిన్పల్లి వినోద్ కుమార్ తెలిపారు.ఈ సమావేశంలో సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్, మాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పట్టణ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, సిరిగిరి చందు, నరాల శేఖర్, జోగిని శంకర్, గోలి మహేష్, నాయకులు కొండ కనుకయ్య, వెంగళ శ్రీకాంత్ గౌడ్, రూరల్ మండల అధ్యక్షుడు గోసుకుల రవి నాయకులు కటకం మల్లేశం గణేష్, వెంకట్ రెడ్డి, హింగే కుమార్, సందీప్, సాయి, రఫీ గోపి మధు, అరుణ్ తంపుల సుమన్ పసుల అంజి అర్బన్ నాగుల రాము గౌడ్ రెహమాన్ సయ్యద్ నాయకులు రమేష్ రావు ప్రతాప్ తదితరులున్నారు.



# శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి స్వాగతం పలుకుదాం

బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్

బీజేపీ రాష్ట్ర నాయకులు ప్రతాప రామకృష్ణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపెల్లి శ్రీధర్ మాట్లాడుతూ దైవ సంబంధులు శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి మహాస్వామి తేదీ 19వ ఆదివారం రోజున వేములవాడకు ధర్మ విజయ యాత్ర లో భాగంగా వేములవాడ కు విచ్చేస్తున్నందున వారికి హిందూ బంధువులందరూ పాల్గొని స్వాగతం పలకాలని కోరారు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ సనాతన ధర్మ పరిరక్షకులు భారత దేశంలో నాలుగు పీఠాలను స్థాపించి వాటిని సంరక్షిస్తున్న దైవ సమానులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారు ధర్మ విజయ యాత్ర లో భాగంగా శంకరా మఠం అభినవ విద్యా తీర్థ సదనం బ్రాహ్మణ నిత్యాన్న సత్రం కుంభాభిషేకానికి విచ్చేస్తున్న సందర్భంగా వేములవాడలోని మహిళలు ప్రతి ఒక్క హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొని వారి అనుగ్రహ భాషణం పొందాలని కోరారు వారి దర్శనం మన జన్మజన్మల పుణ్యంగా భావించి అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రేగుల మల్లికార్జున్ కోలా కృష్ణస్వామి బండ మల్లేశం రుద్రంగి వెంకటేశం సంటి మహేష్ బిల్లా కృష్ణ గుడిసె మనోజ్ వివేక్ రెడ్డి సాయి కటకం శ్రీనివాస్ అన్నం నరసయ్య నామాల శేఖర్ చిక్కుడు మల్లేశం పిన్నింటి హనుమాన్లు జవ్వాజి శేఖర్ గుంటి కనకయ్య మైలారం శ్రీనివాస్ రాజు బిజెపి నాయకులు పాల్గొన్నారు




# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్లా జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త మీసాల అజయ్ తండ్రి మీసాల రాజలింగం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను, మాజీ వార్డు మెంబర్ గసిగంటి కొండయ్య సోదరుడు లక్ష్మీ నర్సయ్య ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను లిబిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు ఆకుల గంగారాం, దేగావత్ తిరుపతి, దయ్యాల కమలాకర్, గంగం మహేష్, మాడిశెట్టి ఆనందం, మంచే రాజేశం, చెప్యాల గణేష్, ఉప్పులూటీ గణేష్, తలారి నర్సయ్య, దయ్యాల పెద్దులు, చిట్టాపురం నరసయ్య, నారాయణ, సింగారపు గంగాధర్, కోడిగంటి శ్యామ్, కదాసు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాది మహేష్ ను ఘనంగా సన్మానించిన ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఎల్ఎల్ఎం లో ఉస్మానియా యూనివర్సిటీ లో సీటు సాధించిన న్యాయవాది బీమా మహేష్ ని ఘనంగా సన్మానించిన సీనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి బొడ్డు ప్రశాంత్ కుమార్ ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ కోర్ట్ ఏజిపి పుప్పాల భానుకృష్ణ న్యాయవాది హరికృష్ణ పాల్గొన్నారు



# రాబోయేస్థానిక ఎన్నికల బరిలో.. బొంతల కళ్యాణ్ చంద్ర..

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త:**

స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ఖచ్చితంగా బిజెపి జెండా ఎగరవేస్తాము.. అన్ని చోట్లలో ప్రజల మద్దతు ప్రజల అభిమానం ప్రతి హిందువు బిజెపి అభిమానులుగా ఉంటూ బిజెపిని గెలిపిస్తుందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర తెలియపరిచరు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న గ్రామ పాలనను గాడిలో పెట్టే.. ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని , రెండేళ్ల కాలంగా గ్రామ పరిపాలన వ్యవస్థ సక్రమంగా నిధులు లేక గ్రామాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలు వేల రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు హైకోర్టు సుప్రీంకోర్టులు షాక్ లుఇస్తున్నయి. పాత రిజిస్ట్రేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చు అని కోర్టు తీర్పు ఇవ్వటంతో ఆ ఎన్నికలు ఉంటాయో ఉండవు అనే భ్రమలో ప్రజలు అయోమయంలో గురవుతున్నారు. ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వాన్ని ప్రజలు అంటున్నారు. 22 నెలలు గడిచిన కూడా గ్రామపంచాయతీలలో ఎలాంటి నిధులు లేక ఇబ్బంది పడుతున్న గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రజలు గ్రామాలలో అభివృద్ధి లేక నీరుకారిపోతున్నారు.




ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి ఈ యొక్క 42 శాతం రిజర్వేషన్ను పై దృష్టి సాధించి అతి త్వరలోనే ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం కచ్చితంగా స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగరవేస్తాము. ప్రతి చోటా బిజెపి నాయకుడు గా విజయం మాదే అని బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. అదేవిధంగా బొంతల కళ్యాణ్ చంద్ర పూర్వము ఏబీవీపీ కార్యకర్తగా ఆర్ఎస్ఎస్ సభ్యుడుగా.. సమాజసేవ కార్యక్రమంలో చురుకుగా పాల్గొని ఒక ఉద్యమ స్ఫూర్తి తో నాయకుడిగా ఉన్నటువంటి బొంతల కళ్యాణ్ చంద్ర కు సంబంధించిన అభిమానులు రాజకీయం లో రావాలని కోరుకుంటున్నారు.

# ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఇందిరమ్మ ఇల్లు పేద ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు వేములవాడ పట్టణంలోని బస్ డిపో వద్ద గల 144 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గృహ నిర్మాణ ఆర్ అండ్ బి మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు వారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని అన్నారు రాష్ట్రంలోని నిరుపేదలు గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ఆలోచనతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందనీ తెలిపారు గత ప్రభుత్వం పది సంవత్సరాలపాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేయలేదని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు చెప్పినట్లుగా పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చెసి నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందనీ తెలిపారు బస్ డిపో వద్ద 144ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే గతంలో మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు వాటి నిర్మాణం కోసం టెండర్ పక్రియ పూర్తి చేసి త్వరలోనే నిర్మాణాలను డిసెంబర్ 15 లోపు పూర్తి చేయాలని అధికారులకు విప్ సూచించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్, గృహ నిర్మాణ శాఖ పిడి శంకర్ ఆర్అండ్ బి డిఈ శాంతయ్య వరప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ఎస్ఆర్ఆర్ ఇన్ కేబుల్ ఆఫీసులో షార్ట్ సర్క్యూట్ ద్వారా పరికరాలు దగ్ధమవడం బాధాకరం

బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సందర్శణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



వేములవాడ పట్టణం లో బుధవారం రోజున ఎస్ఆర్ఆర్ ఇన్ కేబుల్ ఆఫీసులో షార్ట్ సర్క్యూట్ ద్వారా పరికరాలు దగ్ధమవడం బాధాకరమని పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ అన్నారు వారు ఇన్ కేబుల్ ఆఫీసులో పరిస్థితులను ప్రతాపరామకృష్ణ తో కలిసి సందర్శించి వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ అన్ని రకాల వార్తలను ప్రజల వద్దకు చేరవేసే గొప్ప పాత్ర కేబుల్ నెట్వర్క్ మరియు మీడియా పత్రికా విలేకరులదని అన్నారు నిన్నటి రోజున జరిగిన షార్ట్ సర్క్యూట్ దాదాపు రెండు నుంచి మూడు లక్షల వరకు నష్టం వాటిలిందని కేబుల్ వారు తెలియజేశారని అన్నారు ఈ ఘటనపై సెస్ ఆఫీస్ వారు నివేదిక తీసుకొని ప్రభుత్వం తరఫున గాని వీరికి సహాయం అందించి ఆదుకోవాలని కోరారు

# పాఠశాల విద్యార్థులకు ఉచితంగా రక్త పరీక్షలు

- ఆదిత్య హాస్పిటల్, కామారెడ్డి వారి సహకారంతో

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ఆదిత్య హాస్పిటల్, కామారెడ్డి వారి సహకారంతో , లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద కామారెడ్డి ఆధ్వర్యంలో గురువారం తాడ్వాయి గ్రామం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లొ 6 వ తరగతి నుండి 10 వతరగతి విద్యార్థుల కు 165 పిల్లలకి అందరికి రక్త పరీక్ష లో భాగంగా సి.బి.పి. మరియు బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు ఉచితంగా చేయడం జరిగింది. ఇట్టి రక్త పరీక్ష రిపోర్ట్ రెండు రోజుల లలో వస్తాయని ఆదిత్య హాస్పిటల్ యాజమాన్యం తెలియజేయడమైనది.పిల్లలకు లయన్ బంధం ప్రవీణ్ బిస్కెట్ పాకెట్స్ ఇవ్వడం జరిగింది .ఇట్టి కార్యక్రమం లో స్కూల్ అధ్యాపక బృందం మరియు లయన్ జోన్ చైర్పర్సన్ చిలువేరి మారుతి, లయన్ రామాంజనేయులు సెక్రెటరీ , లయన్ కైలాస్ భూపేష్ కుమార్ పాల్గొన్నారు.




# విలాసాగర్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస ఉత్సవాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



పోషణ మాస ఉత్సవాలు సందర్భంగా కోదు రుపాక సెక్టర్ పరిధిలో బోయినపల్లి మం డలం విలాసాగర్ అంగన్వాడీ సెంటర్ లో ఐసీడీస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ నిర్మల ఆదేశాల మేరకు పోషణ మాసంలో ఇందులో భాగంగా రోజువారి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వ్యాచరచన పోటీలు నిర్వహించడం జరిగింది అందులో గెలుపొందిన విద్యార్థులకు ఫస్ట్ సెకండ్ థర్డ్ ప్రైజ్ ఇవ్వడం జరిగింది మరి యు బాలమృతంతో ఆకు కూరలు పదార్థాలు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ శ్రీనివాసరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు మరియు విలాసాగర్ అంగన్వాడి టీచర్లు శైలజ రాజేశ్వరి లక్ష్మీబాయి వజ్రమ్మ కవిత ఆయలు పిల్లలు గర్భిణీ స్త్రీలు పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్.

### హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**




హనుమకొండ జిల్లాలోని ప్రైవేట్ క్లినిక్ లు, ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం నియమాలను తప్పనిసరిగా పాటించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్, రిజిస్టరింగ్ అథారిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఐఎంఏ, తానా, గైనకాలజిస్ట్ అసోసియేషన్, డెంటల్, ఆయుర్వేదిక్, హోమియో, యునాని, ఫిజియోథెరపి అసోసియేషన్ల ప్రతినిధులతో ప్రభుత్వ నియమ నిబంధనలు మేరకు క్లినిక్ లు, ఆసుపత్రుల ఏర్పాటు, నిర్వహణ, అనుమతులు, ఫీజుల పట్టిక, ఫైర్ సేఫ్టీ, బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్, తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆసుపత్రులు, క్లినిక్ లు నిర్వహించవద్దని, చట్టం నియమాలకు అనుగుణంగా నిర్వహించడంలో అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రుల వద్ద పార్కింగ్ సమస్యలు తలెత్తుతున్నాయని, వీటిపై తరచుగా ఫిర్యాదులు అందుతున్నాయని అన్నారు. ఆసుపత్రిల వద్ద సరైన పార్కింగ్ స్థలం ఉండే విధంగా ఆసుపత్రుల యాజమాన్యాలు చూసుకోవాలన్నారు. కొత్తగా ఏర్పాటు చేసే ఆస్పత్రులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించాలని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ ను తప్పనిసరిగా తీసుకోవాలని, ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటిస్తేనే ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వబడతాయన్నారు. అదేవిధంగా కాలుష్య నియంత్రణ మండలి పి సి బి మార్గదర్శకాల ప్రకారం బయో మెడికల్ వేస్ట్ చార్జీలను ఆసుపత్రుల వద్ద తీసుకోవాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వైద్య సేవల నిమిత్తం ఆస్పత్రులు, క్లినిక్ లకు వచ్చే రోగులకు రాసే చీటీ లో కాంపోజిషన్ తో పాటు మందుల వివరాలు అర్థమయ్యే విధంగా పెద్ద అక్షరాల క్యాపిటల్ లెటర్స్ తో చీటీలో వైద్యులు తప్పనిసరిగా రాయలన్నారు. ప్రతి ఆసుపత్రిలో వైద్య సేవల రుసుమును తెలియజేసే విధంగా ఛార్జీల పట్టిక ప్రదర్శించాలన్నారు. సమావేశంలో చర్చించిన విధంగా ఛార్జీ ల పట్టిక ప్రదర్శనతో పాటు, క్యాపిటల్ లెటర్స్ తో ప్రిస్క్రిప్షన్ రాసే విధంగా ఐఎంఏ, తానా అసోసియేషన్ల సభ్యులకు తెలియజేస్తామని ఆ అసోసియేషన్ల ప్రతినిధులు కలెక్టర్ కు సమాధానమి చ్చారు. ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, జిమ్ సెంటర్లు, అవసరమైన ఇతర చోట్ల సిపిఆర్ ప్రాముఖ్యతను గురించి తెలియజేస్తూ శిక్షణ ఇవ్వడానికి అసోసియేషన్లు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ఆరోగ్యాంశాలకు సంబంధించి ప్రజలు, విద్యార్థులకు అవగాహన కల్పించడానికి భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ విషయమై అసోసియేషన్ లప్రతినిధులు స్పందిస్తూ ఆరోగ్య అంశాలకు సంబంధించి అవగాహన కార్యక్రమాలలో పాల్గొంటామని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగార్జున రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ్ చందర్ రెడ్డి, గైనకాలజిస్ట్ ల అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాధిక, ఐడిఏ అధ్యక్షుడు డాక్టర్ ప్రీతం రెడ్డి, ఆయుర్వేదిక్ అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ రవీందర్, హోమియో అసోసియేషన్ ప్రతినిధి డాక్టర్ సుధాకర్ రావు, ఫిజియోథెరపీ అసోసియేషన్ ప్రతినిధి సురేష్ కుమార్, స్టాటిస్టికల్ అధికారి ప్రసన్న కుమార్, డెమో అశోక్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వాగ్వాదాల తో సర్వసభ్య సమావేశం

### ఆయా శాఖలపై నివేదికను వివరించిన అధికారులు.

**ముంచంగిపుట్ నీలగిరి వార్త ప్రతినిధి**




మండలంలో గల సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ అధ్యక్షతన గురువారం రసాభాసగా సాగాయి. మండలంలో గల వివిధ శాఖల అధికారులు తమ నివేదికలను ప్రజాప్రతినిధులు మధ్య ఉంచారు. ముఖ్యంగా విద్యాశాఖ పై చర్చలో విద్యాశాఖ అధికారి కోదా కృష్ణమూర్తి మాట్లాడుతూ మండలంలో నూతనంగా 66 మంది పోస్టులు వచ్చారని, మండలంలో 99 శాతం పాఠశాలల్లో ఉపాధ్యాయులు నియమితులయ్యారు అన్నారు. ఎన్ఆర్ఈజీఎస్ కు సంబంధించి ఏపీఓ మాట్లాడుతూ.. ఇప్పటివరకు జరిగిన పనుల వివరాలను సభ ముందు ఉంచగా దారేలా ఎంపిటిసి మల్లికార్జున స్పందిస్తూ ఐదు సెంటీమీటర్ల సిల్వర్ మొక్కల పంపిణీ వల్ల ప్రజలకు ఉపయోగకరంగా లేదన్నారు. కొంతమంది మొక్కలు పంపిణీ చేసినప్పుడు రైతుల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నట్లు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా వనగుమ్మ పంచాయతీలో చిన్న మొక్కల పంపిణీ వల్ల మొక్కలు చనిపోతున్నాయి వైస్ ఎంపీపీ భాగ్యవతి అన్నారు. వైస్ ఎంపీపీ 1 సత్యనారాయణ మాట్లాడుతూఉపాధి హామీ పథకం అధికారులు ఒక ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని, మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. గిరిజన ప్రాంతంలో రిజర్వేషన్ లేకపోవడం వల్ల యువత భవిష్యత్తు మొక్కల మీద ఆధార పడాల్సి వస్తుందన్నారు. సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూరైతులకు ఏ మొక్కలు అవసరమో అవి పంపిణీ చేయాలని, సిల్వర్ నేరేడు మొక్కలు పంపిణీ చేయాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో నర్సరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్ అండ్ బి అధికారులు ఇచ్చిన నివేదికలపై సభ్యులు స్పందిస్తూరోడ్లు విస్తరణ చేపట్టాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. రెవిన్యూ శాఖ అధికారుల నివేదికపై లక్ష్మీపురం సర్పంచ్ త్రినాథ్ మాట్లాడుతూ. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యంతోనే భూ సమస్యలు మండలంలో అధికంగా ఉంటున్నాయన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి 64 ఎకరాలు అన్యాక్రాంత మవుతుందని, ఒక్కొక్క భూమికి ఐదు ఆరుగురు చొప్పున ఎల్పిసిలు మంజూరు చేశారని అధికారులపై సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో 13 గ్రామాలకు 370 పట్టాలు పంపిణీ చేయాల్సి ఉందని రెవిన్యూ అధికారి తెలిపారు. మండల వ్యాప్తంగా 14,631 స్మార్ట్ కార్డులు పంపిణీ జరుగుతుందన్నారు. సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే భూ సమస్యలు పెరుగుతున్నాయన్నారు. దానిమీద అధికారులు దృష్టిసారించాలని సూచించారు. వ్యవసాయ శాఖ సంబంధించి అల్లూరి జిల్లాలో ప్రకృతి వ్యవసాయం జిల్లాగా చేయాలనేదే తమ లక్ష్యమని సభ ముందుకు తీసుకురాగా, సభ్యులు స్పందించి భారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వెలుగు ఏపిఎం కళావతి మాట్లాడుతూ మండలంలో 70 కుట్టుమిషన్లు వచ్చాయని, అవి వివిధ పంచాయతీలకు పంపిణీ చేసి వాటి ద్వారా మహిళలకు శిక్షణ అందిస్తామన్నారు. 2016 - 17 సంవత్సరంలో గొర్రెలు మేకలు కొరకు ప్రభుత్వం 6 కోట్లు మంజూరు చేసిందని, అవి లబ్ధిదారుల వద్ద నుండి కోటి రూపాయలు మాత్రమే రికవర్ చేసినట్లు సభ ముందు ఉంచారు. గృహ శాఖ సంబంధించి ఏఈ మాట్లాడుతూ పీఎం జన్మన్ గృహాలు డిసెంబర్ నెలలో ఒక పూర్తి చేయాలని, లబ్ధిదారులు గృహ నిర్మాణాలు వేగవంతం చేసేలాగున ప్రజాప్రతినిధులు సహాయం చేయాలని కోరారు. త్వరలోనే జనరల్ కోటలో గృహాలు ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. అదేవిధంగా అన్ని శాఖల అధికారులు వారి యొక్క నివేదికలను సభ ముందు ఉంచగా కొన్ని శాఖలపై అధికారులు ప్రజాప్రతినిధుల మధ్య రసాభాసాగా చర్చలు కొనసాగాయి. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేయాలని అధికారులను ప్రజాప్రతినిధులు సూచించారు. గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎంపీడీవో కే ధర్మారావు, అరకు మార్కెట్ కమిటీ చైర్మన్, మండల పరిపాలన అధికారి వి సూర్యనారాయణ మూర్తి, వైస్ ఎంపీపీ 1 పాటు బోయిన సత్యనారాయణ, వైస్ ఎంపీపీ 2 భాగ్యవతి, సర్పంచులు ఎంపిటిసిలు అధికారులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల సన్నాహాలు వేగవంతం

### ఘాట్ల పరిశీలనలో కలెక్టర్ కీర్తి చేకూరి

### భక్తుల సౌకర్యం, భద్రత, పారిశుద్ధ్యంపై విభాగాల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



రానున్న గోదావరి పుష్కరాల దృష్ట్యా, ఘాట్ల అభివృద్ధి పనులు, సౌకర్యాలు భక్తుల సురక్షత ఏర్పాట్లపై హేతుబద్ధత విధానంలో ప్రతిపాదనలు సిద్ధం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలియ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ "రాజమండ్రి మరియు కొవ్వూరు డివిజన్ పరిధిలోని పుష్కరఘాట్ల వద్ద భక్తుల సౌకర్యం, శుభ్రత, రవాణా, భద్రత అంశాలపై అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఆయా శాఖలు ప్రతిపాదించిన పనులకి అనుసరించి ప్రతి శాఖకు బాధ్యతలను స్పష్టంగా కేటాయించిన మేరకు పుష్కరాలు ప్రారంభం కంటే ముందు ఆయా శాఖలు పనుల పూర్తిచేయాలన్నారు.గురువారం కలెక్టర్ పర్యటన నేపథ్యంలో కొవ్వూరు గోష్పాదం క్షేత్రం, కృష్ణచైతన్య ఘాట్, భక్తాంజనేయ ఘాట్, శివాలయం ఘాట్, పింఢ ప్రధానం ఘాట్, క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ ఘాట్, హేవ్లాక్ బ్రిడ్జ్ ఘాట్, శ్రీనివాస ఘాట్, యెరినమ్మ ఘాట్ తదితర ఘాట్లను పడవ ద్వారా పరిశీలించారు. యెరినమ్మ ఘాట్ నుండి గోష్పాదం ఘాట్ వరకు తిరుగు ప్రయాణం పడవలో నిర్వహించారు. అనంతరం "గోదావరి నీరాజనం" పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి సమీక్ష నిర్వహిస్తూ రానున్న గోదావరి పుష్కరాలు దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చి ఏర్పాట్లపై సమీక్షలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. పుష్కరాల ఏర్పాట్లపై ఉన్నత స్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల బృందం సమీక్షా సమావేశం జరగనున్న నేపథ్యంలో, జిల్లా స్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో ముందస్తు సన్నాహాలు వేగవంతం చేసే విధానం లో క్షేత్ర స్థాయిలో పరిశీలనా చెయ్యడం జరుగుతోందని వెల్లడించారు. ఈ క్రమంలో కొవ్వూరు, రాజమండ్రి డివిజన్ల పరిధిలోని ప్రధాన ఘాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగింది అని తెలిపారు.భక్తుల సౌకర్యం, భద్రతా చర్యలు, పారిశుద్ధ్యం, రహదారి మరియు రవాణా సదుపాయాలు, తాగునీరు, విద్యుత్, వైద్య సేవలు తదితర అంశాలపై విభాగాల వారీగా సమీక్షించి, తక్షణమే లోపాలను సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పేర్కొంటూ ఎ "పుష్కరాల సమయంలో రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ బృందం కూడా జిల్లాలో పర్యటించే అవకాశం ఉందన్నారు. ప్రతి ఘాట్ వద్ద సదుపాయాలు సమగ్రంగా ఉండేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అన్ని శాఖలు సమన్వయం తో పనిచేసి, ఘాట్ల అభివృద్ధి ప్రతిపాదనలు హేతుబద్ధంగా సిద్ధం చేయాలని, పనులను ప్రతిష్ఠాత్మకంగా పూర్తి చేయాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో వాస్తవ పరిస్థితు లను తెలుసుకునే దిశలో , గోష్పాదం ఘాట్ నుండి కుమారదేవం సినిమా చెట్టు ఘాట్, కుమారదేవం సినిమా చెట్టు ఘాట్ నుండి గండి పోసమ్మ దేవాలయ ఘాట్ వరకు రోడ్డు మార్గంలో ఘాట్ల పరిస్థితిని కలెక్టర్ పరిశీలించారు. రూట్ మ్యాప్ ప్రకారం మొత్తం వివరాలు అధికారులు తెలియ చేశారు.

**పర్యాటక శాఖ ప్రాజెక్ట్ పై సమీక్ష:**

కొవ్వూరు వద్ద గోదావరి ఒడ్డున పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు నిర్మాణంలో ఉన్న పర్యాటక అభివృద్ధి ప్రాజెక్టు పురోగతిని అధికారులు కలెక్టర్ కు తెలియ చేయడం జరిగింది. 26 కాటేజీలు, బార్, రెస్టారెంట్, స్విమ్మింగ్ పూల్, కాన్ఫరెన్స్ హాల్ వంటి సౌకర్యాలతో కూడిన ఈ ప్రాజెక్టులో 60% పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులు 2027 పుష్కరాల ప్రారంభానికి ముందే గానే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత, శ్రీవత్స కన్సల్టెంట్ బి. కిరణ్, దిశ్వ కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బారాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్ని, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు పి మురళీకృష్ణ ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ ఎండిఓ ఏ ఈ జి. సందీప్, ఇరిగేషన్ ఈఈ జి. శ్రీనివాస్, డి ఈ కే. త్రినాథ్, ఏఈ మణికంఠ, జిల్లా టూరిజం ఆఫీసర్ పి. వెంకటాచలం, ఆర్డీ సిహెచ్. పవన్ కుమార్, ఆర్ %c% బి ఈఈ జి. రూప్ కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై ఎల్లారెడ్డి పోలీసులు దాడి

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి:**

నమ్మకమైన సమాచారం మేరకు ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తన సిబ్బందితో కలిసి లింగారెడ్డిపేట గ్రామ శివారులో గల గంగమ్మ గుడి సమీపంలో పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ దాడిలో 7 మంది వ్యక్తులు పట్టుబడగా, 5 మంది పారిపో యారు.స్థలంలో నుండి ?1,920 నగదు, 9 బైక్‌లు, 6 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎల్లారెడ్డి పోలీసులు తెలిపారు.



# జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

జీఎస్టీ సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని తెలుగుదేశం నాయకులు మాజీమున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని అన్నారు. గురువారం కొవ్వూరు రవాణా శాఖ ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్ అవగాహన ర్యాలీ నిర్వహించారు.. మెరక వీధి వాటర్ ట్యాంక్ నుండి బస్టాండ్ వరకు ఆటో లతో ర్యాలీ నిర్వహించి ప్రజలకు సూపర్ జీఎస్టీ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూరపనేని చిన్ని మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఆర్థిక భరోసాను కల్పించాలని జీఎస్టీ సంస్కరణలను తీసుకురావడం జరిగిందన్నారు. దీని ద్వారా ప్రతి కుటుంబానికి నెలకు 15 వేల రూపాయలు ఆదా అవుతుందని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో భారతదేశం ఆర్థిక అభివృద్ధి మెరుగుపరచడం జరుగుతుందని దేశం రాష్ట్రం అభివృద్ధితో పాటు ప్రజలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని సంకల్పంతో జీఎస్టీ 2.0 సంస్కరణలను తీసుకురావడం జరిగిందన్నారు. నిత్యవసర వస్తువుల ధరలతో పాటు రవాణా విద్య వైద్య విద్యుత్ పరికరాల కొనుగోలు పై జిఎస్టి తగ్గింపు జరిగిందన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వి ఎల్ ప్రవీణ, భారతీయ జనతా పార్టీ నాయకులు బోడపాటి ముత్యాలరావు పిల్లలమర్రి మురళీకృష్ణ , కొండపల్లి రత్న సాయి,జనసేన కొవ్వూరు పట్టణ అధ్యక్షుడు దేగల రాము, ఎన్డీఏ కూటమి నాయకులు, కొవ్వూరు తాళ్లపూడి ఆటో యూనియన్ సభ్యులు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు



# నకిలీ మద్యానికి చెక్ పెట్టేందుకు యాప్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**



నకిలీ కల్తీ మద్యాన్ని అడ్డుకునేందుకు ప్రభుత్వం సురక్ష ఏపీ ఎక్సైజ్ యాప్ ను తీసుకొచ్చిందని కొవ్వూరు ఎక్సైజ్ సీఐ జి.సత్యనారాయణ తెలిపారు. సీఐ సత్యనారాయణ గురువారం విలేకరులతో మాట్లాడుతూ మద్యం సీసాపై ఉన్న బార్ కోడ్ ను స్కాన్ చేస్తే చాలు దాని హీల్ కోడ్ బ్రాండ్ పేరు సీసా పరిమాణం బ్రాంచ్ ఐడి ఎమ్మార్పీ తయారైన తేదీ తదితర సమగ్ర వివరాలు క్షణంలో వస్తాయని ఈ యాప్ లో బార్ కోడ్ స్కాన్ చేసినప్పుడు ఎర్రర్ అని వస్తే అది నకిలీ మద్యం అని అనుమానించవచ్చునని ఆయన తెలిపారు

**యాప్ డౌన్లోడ్ విధానం:**

మీ ఫోన్లో ఇంటర్నెట్ సదుపాయం ఉందాలి.ఇది ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ల ప్లే స్టోర్ లో అందుబాటులో ఉంటుంది.యాప్ పేరు: "సురక్ష - ఏపీ ఎక్సైజ్ డిపార్ట్మెంట్"ఇన్స్టాల్ చేసిన తర్వాత రెండు ఎంపికలు కనిపిస్తాయి:ఒకటి - వినియోగదారుల కోసం , ఇంకొకటి - మద్యం షాపు నిర్వాహకుల కోసం

**ప్రజలకు సూచనలు:**

ప్రజల సురక్షిత మద్యం వినియోగాన్ని నిర్ధారించడానికి, "ఎక్సైజ్ శాఖ సురక్షా" యాప్ ను ఉపయోగించాలన్నారు.యాప్ ఓపెన్ చేసిన తర్వాత బాటిల్ పై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి.స్కాన్ చేసిన వెంటనే ఆ బాటిల్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఫోన్ స్క్రీన్‌పై కనిపిస్తాయి.ఒకవేళ మద్యం అయితే "డీటెయిల్స్ నాట్ ఫౌండ్ " అని కనిపిస్తుంది.యాప్‌లోని సమాచారం జిల్లా కేంద్రంలోని అధికారుల రాష్ట్ర స్థాయి అధికారుల డేటాబేస్‌కు పంపబడుతుంది.ఈ విధంగా ప్రజలు కల్తీ మద్యం కొనుగోలు చేయకుండా జాగ్రత్త పడవచ్చు అని తెలియ చేశారు.

# మొక్కలకు జాలీలు పంపిణీ చేయాలి

**ముంచంగి పుట్టు**

**నీలగిరి వార్త ప్రతినిధి**



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరు చేసిన సిల్వర్ మొక్కలు రక్షణకు ఇనుపకంచెలు జాలీలు ప్రతి రైతుకు మంజూరు చేయాలని ఆదివాసి గిరిజన సంఘం ముంచంగిపుట్టు మండ కమిటీ డిమాండ్. మండలంలో ఉన్న 23 గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఇచ్చిన మొక్కలు రక్షణగా కు ఎంజిఎన్ఆర్జీఎస్ ద్వారా మొక్కలు చుట్టూ కంచె లేకపోవడంతో పశువులు ఆవులు మేకలు వంటి జంతువులు మొక్కలను పాడు చేస్తున్నాయని దీన్ని ఉద్దేశించి ఉపాధి హామీ పథకం ద్వారా జాలీలు ఇనుపకంచెలు రైతులకు సరఫరా చేస్తే మొక్కలు రక్షించుకోవడానికి ఉపయోగకరంగా ఉంటుందని ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో 16 న జరిగిన మండల సర్వసభ సమావేశంలో వినతి పత్రం స్థానిక ఎంపీడీవో కి అందజేసారు ఎంపీడీవో స్పందిస్తూ పై అధికారులతో చర్చించి వారి ఆదేశాలు మేరకు అనుమతి ఇస్తే ఖచ్చితంగా ఇనుప కంచెలు జాలీలు రైతులకు అందించి ఏ విధంగా చర్యలు చేపడతామని ఎంపీడీవో గారు ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్. వెంకటేశ్వరరావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎంఎం శ్రీను గిరిజన సభ సీనియర్ నాయకులు మటన్ నర్సింగరావుపేట రాములు పిసా కన్వర్ ఉపాధ్యక్షుడు కిల్లో నారాయణ ఖిల్లో రామ్మూర్తి కిలో వద్దు కుర్ర సంక్రాంత్, సిపిఎం సీనియర్ నాయకులు సులభంగానపరం దొర కొండపడ క్వన్టర్ పీస్ బాలరాజు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ ఆధ్వర్యంలో జీఎస్టీ పై అవగాహన

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రభుత్వం తగ్గించిన జి.ఎస్టీ. పై ప్రజా రవాణా శాఖ అధికారి పి. రాజన్న ఆధ్వర్యంలో గురువారం చోడవరంలో వాహన వినియోగదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. బజాజ్, హీరో, యమహా తదితర షో రూం ల వద్ద వాహన వినియోగ దారులకు అవగాహన కల్పించి, కొత్తూరు జంక్షన్ వరకు ఆటో సిబ్బందితో కలిసి ర్యాలి నిర్వహించారు. రూ. 2,50,000 యమహా ద్వి చక్ర వాహనం జి.ఎస్టీ. రూ. 25,000లు తగ్గింపుతో వాహన దారుడు తేజ కు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజన్న చేతులు మీదుగా వాహనం అందజేశారు. ఈ కార్యక్రమం లో జి. ఎస్టీ. అధికారి కిశోర్ కుమార్, ఎం.పి.డి.ఓ. ఆంజనేయులు, అధికారులు, పాల్గొన్నారు.



## ఘనంగా పోషణ మాసోత్సవ కార్యక్రమాల ముగింపు

**ముంచంగి పుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

ముంచింగిపుట్టు మండలం ఐసిడిస్ ప్రాజెక్టు పరిధిలో గత నెల సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వరకు జరిగినటువంటి పోషణ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా ముగింపు రోజు కార్యక్రమము మండలంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని యు విమల కుమారి వారి ఆధ్వర్యంలో నిర్వహించబడినది ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల అధ్యక్షులురాలు అరిసెల సీతమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్నటువంటి పోషకాహారమును గర్భిణీలు బాలింతలు 7 నెలల నుండి ఆరు సంవత్సరములు వరకు పిల్లలకు పూర్తిస్థాయిలో లబ్ధిదారులు వినియోగించుకునేలా వారికి పోషణ పై అవగాహన కల్పించిన అంగన్వాడీ కార్యకర్తలను సూపర్వైజర్లను అభినందిస్తూ లబ్ధిదారులకు పరిసరాల్లో దొరికేటువంటి తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్నటువంటి ఆహారాలను ఏ విధంగా తీసుకోవాలో తగిన సూచనలు సలహాలు పూర్తిస్థాయిలో అందేలా మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు అదేవిధంగా కార్యక్రమానికి హాజరైనటువంటి మండల అభివృద్ధి అధికారి కె ధర్మారావు గారు మాట్లాడుతూ కార్యకర్తలు ఏర్పాటు చేసినటువంటి ఫుడ్ ఎగ్జిబిషన్ ను అభినందిస్తూ పోషక విలువలు గూర్చి మరింత సమాచారాన్ని కార్యక్రమానికి హాజరైన అంగన్వాడీ కార్యకర్తలకు అందించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్లు అంగన్వాడీ కార్యకర్తలు మండల ఎంపీటీసీలు సర్పంచులు ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రీమియర్ లీగ్ లో విజేతగా నిలిచిన సజ్జు బృందం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణ సింగరేణి పాఠశాల మైదానంలో నాలుగు రోజులుగా జరుగుతున్న ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ గురువారం ఘనంగా ముగిసింది. పట్టణంలో యువకులు, క్రికెట్ ప్రియులు పెద్ద సంఖ్యలో మైదానంలో చేరి గడిచిన నాలుగు రోజులుగా టోర్నమెంట్ వీక్షించారు. గురువారం అట్టహాసంగా జరిగిన టోర్నమెంట్ తుదిపోరులో సజ్జు లెవెన్, ఓ.జి లెవిన్ జట్లు తలపడ్డాయి. పదిహేను ఓవర్లలో 92 పరుగులు తీసి ఓ.జి లెవెన్ జట్టు నిలిచింది. 93 పరుగులు లక్ష్యంతో బరిలోకి దిగిన సజ్జు లెవెన్ మూడు వికెట్లు కోల్పోయి పన్నెండు ఓవర్లలో విజయం సాధించి విజేతగా నిలిచింది. కార్మికులు కార్మిక ప్రాంత ప్రజలు, పిల్లలు, క్రీడా ప్రియులతో నిత్యం కిటకిటలాడే మైదానం సింగరేణి సేవలకు ప్రతిబింబం. ఈ మైదానంలో సేవలు అందిస్తున్న సింగరేణి ఉద్యోగి నస్పూర్ తిరుపతిని క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు, యువకులు ప్రేమ పూర్వకంగా ఆహ్వానించి మధ్యానం బోజన సమయంలో అత్యంత సామాన్య ఉద్యోగి తిరుపతి చేతుల మీదిగా విజేతలు టోర్నమెంట్ కప్ తోపాటుగా నగదు ప్రోత్సాహం అందించడం అందరికి ఆనందం కలిగించింది. . ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, క్రీడాకారులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు షబ్బీరుద్దిన్ సజ్జు, తిరుపతి, కిషోర్, రమేష్, తేజా, కర్ణాకర్, గదే రాజు, వెంకటేశ్, తిరుపతి, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



## జనసేన కార్యకర్త కుటుంబానికి పరామర్శ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి గజ్జరం గ్రామానికి చెందిన తోట దుర్గారావు కుమారుడు, జనసేన కార్యకర్త తోట వీర వెంకట రమణ(24) ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. ఈ నేపథ్యంలో జనసేన పార్టీ తాళ్ళపూడి మండల అధ్యక్షులు గంటా కృష్ణ కొవ్వూరు నియోజకవర్గంలోని జనసైనికులు కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా గంటా కృష్ణ కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ముందుగా ధైర్యం చెప్పారు. మీకు పార్టీ తరపున ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా కల్పించారు. కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఫోన్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని అన్నారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు పి.కె.రంగారావు, మద్దూరు సర్పంచ్ ఉప్పులూరి బాబ్జి, కొవ్వూరు మండల వైస్ ఎంపీపీ వీరమళ్ల నారాయుడు, కాపవరం సొసైటీ అధ్యక్షులు సుంకర సత్తిబాబు, కల్లేపల్లి ప్రభాత్ పాస్టర్ యేసన్న, తిరుమలశెట్టి రామ్మూర్తి, బొక్కా నాగేంద్ర తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించిన వారిలో ఉన్నారు.



# వరి తెగుళ్లను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని వరి సాగు పై చీర పీడలను గుర్తించేందుకు శాస్త్రవేత్తలు బృందం గురువారం పర్యటించింది.కె.వి.కె కొండంపూడి శాస్త్రవేత్తలు బృందం, డి ఆర్ సి అనకాపల్లి వ్యవసాయ అధికారులచే చీడికాడ మండలంలో అప్పలరాజుపురం, కండివరం, సిరిజం, జైతవరం గ్రామాలలో వరి పంటలో చీడ పీడల పరిశీలనకై కెవికె కొండంపూడి శాస్త్రవేత్తలు పర్యటించారు.ప్రస్తుతం వరి పంటపై సుడిదోమ ఆకు ముడత పొడ తెగులు పొటాష్ లోప లక్షణాలను గుర్తించడం జరిగిందన్నారు.ఆకు ముడత పురుగు– ఈ పురుగు ఆశించి ఆకుల పత్ర హరిదాన్ని గోకి తిని వేయడం వలన ఆకులు ముడుచుకు పోయి తెల్లగా కనిపిస్తాయి నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్పీ 2.0 గ్రాములు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయడం ద్వారా ఉధృతిని తగ్గించవచ్చు.సుడిదోమ( దోమపోటు)– ఈ పురుగు ఆశించిన పొలంలో వరి పంట సుడులు సుడులుగా ఎండిపోతుంది. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు పంట మొత్తం కాలిపోయినట్లుగా కనిపిస్తుంది. యూరియా ఎరువుల వాడకాన్ని తగ్గించాలి. పొలంలో రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల చొప్పున కాలిబాటలు వదలాలి. పొలాన్ని అడపాదడపా ఆరబెట్టాలి. ఈ పురుగు నివారణకు పై మెట్రోజైన్ 0.6 గ్రాములు డైనో టేఫ్యూరాన్ 0.4 గ్రాములు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయడం వలన ఈ పురుగు ఉధృతిని తగ్గించవచ్చు. పాము పొడ తెగులు( పాసి తెగులు): ఈ తెగులు ఆశించిన వరి ఆకులపై బద్దీల మాదిరి మచ్చలు ఏర్పడడం వలన ఆకులు ఎండిపోవును.నివారణకు వరి పొలం గట్లను ఎప్పటికప్పుడు గడ్డి లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలి. సిఫారసు చేసిన యూరియా



మోతాదును మాత్రమే వరి పంటకు వినియోగించాలి. ఈ తెగులు నివారణకు అజాక్సి స్ట్రోబిన్ం టే బ్యూ కొనజోల్ 1.5 మిల్లీలీటర్లు ఒక లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేయడం ద్వారా ఉధృతిని తగ్గించవచ్చు.పొటాషియం లోపం: వరి పంటకు పొటాషియం తగిన మోతాదులో అందనప్పుడు ఆకులన్నీ ఎరుపు రంగులోకి మారి పంట మొత్తం కాలిపోయినట్లుగా కనిపిస్తుంది.నివారణకు 10–15 కిలోలు పొటాష్ ఎరువును ఒక ఎకరాకు వేసుకోవాలి లేదా 13–0–45 ఎరువును 3–5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారి చేయడం ద్వారా పొటాషియంలోపాన్ని సవరించవచ్చున్నారు. కార్యక్రమంలోడా. ఎన్ .రాజ్ కుమార్– ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా. ఎన్ .సత్తిబాబు– సైంటిస్ట్డా. ఏ .సౌజన్య– సైంటిస్ట్ వి .తులసీమని– వ్యవసాయ అధికారి, డి ఆర్ సి, అనకాపల్లి, మండల వ్యవసాయ అధికారిని ఏ కృష్ణవేణి పాల్గొన్నారు.

## పశువులకు వ్యాధి నిరోధక టీకాలు

**ముంచంగిపుట్టు నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలోని,కుమడ పంచాయితీ, మూలపుట్టు గ్రామంలో ఉదయం 8:30గం లకు మండల పశు వైద్య అధికారి ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు, వ్యాధి బారిన పడకుండా మందులు, తగు జాగ్రత్తలు వివరించడం జరిగింది. ఈ సుమారుగా 114జతల ఆవులకు,(ఎఫ్ ఎం డి) వ్యాక్సినేషన్ చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ , ఎంపిటిసి , ఏ హెచ్ ఏ లు మహేష్, సునీల్, శేఖర్, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రైతన్నకు తప్పని యూరి'యాతన'

రైతు భరోసా కేంద్రాలు సచివాలయాలు ప్రాథమిక సహకార సంఘాల్లో లభ్యం కాని

పంట ఎరువులు అధిక ధరలతో అన్నదాత బతుకులతో ఆటలు

తక్షణమే జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి

ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి

**చోడవరం నీలగిరి వార్త ప్రతినిధి**

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ మొదలు రైతాంగాన్ని యూరి'యా తన' వెంటాడుతోంది. ఎరువులు, విత్తనాలు కల్తీ తో పాటు నబజారుకు తరలిస్తూ, కృత్రిమ కొరత సృష్టిస్తూ, అధిక ధరలు, ..... డిమాండ్ సృష్టిస్తూ .. రైతన్న బతుకులతో ఆటలాడుతున్నారని ఏ.పీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డిపల్లి అప్పలరాజు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు గురువారం స్థానిక పి.ఎస్ పేట రోడ్డులో గల గ్రోమోర్ కేంద్రంలో యూరియా కోసం రైతన్నల పడిగాపులు, తోపులాటలు పై మీడియాతో సమావేశమైన ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డిపల్లి మాట్లాడుతూ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మే ప్రైవేటు వ్యాపారుల చర్యలతో అన్నదాతలను యూరి'యాతన' వెంటాడుతోందని తెలిపారు. ఎరువులు విత్తనాల వ్యాపారులను నియంత్రణ చేసే వ్యవసాయ అధికార యంత్రాంగం, వ్యాపారులు ఇచ్చే లంచాలతో మొద్దు నిద్ర నటిస్తుండడంతో, తప్పనిసరి పరిస్థితుల్లో అధిక ధరలకు యూరియా కోసం ప్రైవేటు దుకాణాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. ప్రతీ ఏడాది వ్యవసాయ గణాంకాల ప్రకారం ఏ పంట ఏ మేర సాగవుతుందో, వాటికి కావలసిన వ్యవసాయాధికారిక ఎరువుల లెక్కలు ఏమవుతున్నాయని ప్రశ్నిస్తున్నారు. బహిరంగ మార్కెట్లో ప్రతి ఏడాది ఎరువులు, విత్తనాలు విక్రయించే దుకాణాలు పెరుగుతున్నాయే తప్ప రైతాంగానికి ఎరువులు, యూరియా ఉండటం లేదు. ప్రైవేటు, గ్రోమోర్ కంపెనీ వ్యాపారుల ఇష్టారాజ్యంగా అమ్ముతూ యదేచ్చగా అన్నదాతలను ఆందోళన పాలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఏడాదికేడాది పెట్టుబడి ఖర్చులు మితిమీరి పెరుగుతుండడంతో వ్యవసాయదారులు కూలీలుగా మారుతున్నారని తెలిపారు. యూరియా ఎరువులు అమ్మకాల్లో ఇదే విధానం కొనసాగిస్తే కొద్ది రోజుల్లో వ్యవసాయం కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడుతుందని హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ ఉన్నతాధికారులు ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అధిక ధరలకు నల్ల బజారులో అమ్మే వ్యాపారులు, గ్రోమోర్ కంపెనీ దుకాణాలు పై కఠిన చర్యలు తీసుకొని వారి లైసెన్సులు రద్దు చేయాలని, కార్మిక, కర్షక నేత రెడ్డిపల్లి డిమాండ్ చేశారు.



## సర్వసభ్య సమావేశానికి అధికారులు హాజరు కావాలి

ఎమ్మెల్యే బండారు

**చీడికాడ నీలగిరి వార్త ప్రతినిధి**

మండల పరిషత్ సమావేశానికి మండల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సూచించారు. చీడికాడ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ జయమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఇతర సమావేశాలు ఉన్న మండల స్థాయి అధికారులు మండల పరిషత్ సమావేశానికి తప్పనిసరి హాజరు కావాలన్నారు. పెండింగులో ఉన్న గృహాలు నిర్మాణాలకు లబ్ధిదారులకు గ్రామ సభ నిర్వహించాలని హౌసింగ్ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు ప్రస్తుత గృహ నిర్మాణానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూడు లక్షలు మంజూరు చేస్తుందన్నారు అర్హులైన ప్రతి వ్యక్తి గృహాలు నిర్మించుకునేలా హౌసింగ్ సిబ్బంది ప్రజా ప్రతినిధులతో కలిసి గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించాలని ఆయన కోరారు ప్రతి రైతు పండుతోటలు కాయకూరలు పువ్వులు పంటలు పండించాలని ఆయన కోరారు జల్ మిషన్ పనులు వంద శాతం గ్రామాల్లో పూర్తి చెయ్యాలని ఆయన అధికారులును ఆదేశించారు ఈ సమావేశంలో ఎంపీడీవో హేమసుందర్ ,తహసిల్దార్ కిషోర్ లింకన్ , వైస్ ఎంపీపీలు కిమిడి చిన్నమ్మలు, ధర్మిశెట్టి స్వాతి, సర్పంచులు ఎంపీటీసీలు వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనలు రాష్ట్రానికి ఒరిగింది ఏమీ లేదు

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు.సయ్యద్ జావీద్ అన్వర్.

**మార్కాపురం అక్టోబర్ 16**

**నీలగిరి వార్త ప్రతినిధి.**



మార్కాపురం..పేద ప్రజలకు జీఎస్టీ కీ తగ్గించామని కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా కర్నూలులో సభ ఏర్పాటు చేసి,ప్రధాని నరేంద్ర మోడీ పర్యటించడం వల్ల రాష్ట్రానికి ఏమి ప్రయోజనం ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు సయ్యద్ జావిద్ అన్వర్ గురువారం న ఒక ప్రకటనలు ఎద్దేవా చేశారు..కాంగ్రెస్ నేత సయ్యద్ జావిద్ అన్వర్ మాట్లాడుతూ ఇటువంటి పర్యటన వలన కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా కావడం తప్ప ప్రయోజనమేమీ లేదని తెలిపారు..నరేంద్ర మోడీ రాష్ట్రానికి ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఇటువంటి తూతు మంత్రపు పర్యటనల వల్ల ఈ ప్రాంతానికి ఒరిగిందేమీ లేదనిఈ అన్నారు..సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు శ్రీశైలానికి వెళ్లడానికి కనీసం రైల్వే కనెక్టివిటీని కూడా కూటమి నాయకులు ఏర్పాటు చేయించకపోవడం ఈ ప్రాంత నాయకుల అసమర్ధతకు నిదర్శనమన్నారు..కూటమి ప్రభుత్వం అభివృద్ధి పై దృష్టి సారించకుండా ప్రజలను మభ్యపెడుతూ చేసేది గోరింత అయితే ఆర్భాటం కొండంత చేసుకుంటూ కాలం వెళ్లబుచ్చుతుందన్నారు.. జీఎస్టీ వలన వసూలు చేసే ధనం ఎటువంటిఅభివృద్ధికార్యక్రమాలకు ఉపయోగిస్తున్నారో ఎవరికి అంతుపట్టని విషయం అని అన్నారు..ఎన్డీఏ కూటమి పాలన వల్ల ఈ రాష్ట్రం అగమ్యగోచరంగా తయారయిందని పేర్కొన్నారు..

## గోదావరి హారతి కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్‌డీవో రాణి సుస్మిత,

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

అక్టోబర్ 27వ తేదీన జరగనున్న కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో గోదావరి హారతి కార్యక్రమం కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి రాణి సుస్మిత తెలిపారు.గురువారం స్థానిక ఆర్‌డీవో కార్యాలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో గోదావరి హారతి పోస్టర్‌ను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో జరిగే గోదావరి హారతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు.వీక్షకుల సౌకర్యార్థం సిట్టింగ్ ఏర్పాట్లు పెంచుతున్నామనీ తెలిపారు. మూడు పంట్లు ఏర్పాటు చేసి వేదికను విశాలంగా మార్చినట్లు వివరించారు. గతసారి తలెత్తిన లోపాలను పరిగణనలోకి తీసుకొని ఈసారి ప్రతిష్టాత్మకంగా, సజావుగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి ఉత్సవమూర్తులను తీసుకువచ్చి వారి సంప్రదాయం ప్రకారం గోదావరి తీరంలో హారతి కార్యక్రమం నిర్వహించ నున్నట్లు ఆమె తెలియ చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, లోకకల్యాణం కోసం ఈ హారతి కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మికంగా, ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీమున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్న, పిల్లలమర్రి మురళీకృష్ణ, దాస సాహిత్య ప్రాజెక్ట్ కోఆర్డినేటర్లు ఎన్.వి. శివరామకృష్ణ, కలగర శ్రీనివాసు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.